ప్రజాశక్తి

మంగళవారం 10 సెప్టెంబర్ 2024 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

అంచనాలకు ఆటంకం

తొలగని వరదతో కొనసాగుతున్న ముంపు -12లోగా నష్టం వివరాల నమోదుకు అవకాశం

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

ఇటీవల భారీ వర్షాలకు ముంపు బారిన పంటల వివరాలను నమోదుకు అధికారుల కసరత్తు కొలిక్కి రాలేదు. ఈ నెల 10వ తేదీలోగా వివరాలు పంపాలని రాష్ట్ర రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించినా వివిధ ప్రాంతాల్లోని పొలాల్లో నీరు ఇప్పటికీ తొలగకపోవటంతో నష్టం వివరాలను నమోదుకు ఆటంకాలు ఏర్పడుతున్నాయి. గుంటూరు జిల్లాలో దాదాపు రెండు లక్షల ఎకరాల్లో పైర్లు నీట మునిగాయి. లక్ష ఎకరాల్లో పైర్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. ప్రాథమిక అంచనాల ప్రకారం 83 వేల ఎకరాల్లోని పైర్లు ముంపునకు గురైనట్లు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎన్.వెంకటేశ్వర్లు తెలిపారు. 75 వేల ఎకరాల్లో వరి పైరు నీటమునిగి ఎందుకు పనికి రాకుండా పోయింది. పెదకాకాని, దుగ్గిరాల, పొన్నూరు, కాకుమాను, తెనాలి, కొల్లిపర, వట్టిచెరుకూరు, చేబ్రోలు మండలాల్లో భారీ నష్టం వాటిల్లింది.

గత నెల 31వ తేదీన కురిసిన అతి భారీ వర్షాలతో పాటు కృష్ణానది తీర ప్రాంతానికి పెద్ద ఎత్తున వరద కూడా రావటంతో కాల్వలు, డ్రెయిన్లు తెగిపోయి నీరంతా పొలాలపై పడింది. చాలా కాలంగా కాల్వల నిర్వహణలో పాలకుల లోపభూయిష్ట విధానాల వల్ల భారీ వర్షాలకు నీరు కదలక 10 రోజులపాటు పైర్లు వరదనీటిలో చిక్కుకున్నాయి. పొలాల్లో సగటున మూడు నుంచి ఐదు అడుగుల నీరు పారింది. ఉద్యాన పంటలకు కూడా కోలుకోలేని దెబ్బ తగిలింది.పసుపు, అరటి కంద, మునగ, బొప్పాయి, దొండ, తమలపాకు, కూరగాయల తోటలు, పూల తోటలు నీటమునిగాయి. ఉద్యాన పంటలకు ఇప్పటికే ఎకరాకు రూ.30-40 వేల వరకు రైతులు పెట్టుబడి పెట్టారు. కొన్ని ప్రాంతాల్లో పంట పూర్తిగా నాశనం కావడంతో వీటిని తొలగించి మళ్లీ పంట వేయటానికి రైతులకు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. ప్రాథమిక అంచనాల ప్రకారం గుంటూరు జిల్లాలో 83 వేల ఎకరాల్లో వరి, 10 వేల ఎకరాల్లో పత్తి, 1750 ఎకరాల్లో మినుము,500 ఎకరాల్లో ఇతర పంటలు దెబ్బతిన్నాయని జిల్లా వ్యవసాయ శాఖాధికారి తెలిపారు. నష్టం వివరాల నమోదుకు ఈనెల 12వ తేదీ వరకు ప్రభుత్వం అవకాశం ఇచ్చిందని, పూర్తిగా నీరు కదలక 10 రోజులుగా ముంపులో ఉన్న పంటలను నూరు శాతం నష్టం జరిగినట్టుగా పరిగణిస్తామని అన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం 33 శాతం కంటే ఎక్కువ పంట నష్టం జరిగితే రైతులు పరిహారానికి అర్హులవుతారని తెలిపారు. మరోవైపు 30 వేల ఎకరాల్లో ఉద్యాన పంటలు పూర్తిగా నీట మునిగాయి.

సమావేశంలో మాట్లాడుతున్న రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య

ప్రతిరైతునూ ఆదుకోవాలి

కౌలురైతులకే నష్టపరిహారం దక్కాలి : రైతు సంఘం

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

వర్షాలకు పంటలు దెబ్బతిన్న ప్రతి రైతునూ ఆదుకోవాలని, రూ.రెండు లక్షల రుణాలను మాఫీ చేయాలని రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య కోరారు. మండలంలోని వడ్డేశ్వరంలోని కేబీ భవన్‌లో సంఘం గుంటూరు జిల్లా విస్తృత సమావేశం సోమవారం జరిగింది. సమావేశానికి సంఘం జిల్లా అధ్యక్షులు జొన్న శివశంకరరావు అధ్యక్షత వహించారు. కృష్ణయ్య మాట్లాడుతూ ఆగస్టు 30, 31 తేదీల్లో అధిక వర్షపాతంతో జిల్లా వ్యాప్తంగా పంటలు నీట మునిగి, రైతులు తీవ్రంగా నష్టపోయారని చెప్పారు. కృష్ణా నదికి ఎగువ నుండి వరద నీరు అధికంగా రావడం, దిగువన కృష్ణానది పరివాహక ప్రాంతంలో ఉన్న లంక పొలాలు పూర్తిగా నీట మునిగాయని అన్నారు. సుమారు లక్ష ఎకరాల్లో పంటలు నష్టపోయి రైతాంగం అప్పులు పాలయ్యే పరిస్థితి వచ్చిందని తెలిపారు. విజయవాడ ప్రాంతంలో రెండు లక్షల మంది

2లో

బాలికపై లైంగిక దాడి - పాస్టర్‌కు 20 ఏళ్ల జైలు

ప్రజాశక్తి - గుంటూరు లీగల్

బాలికపై లైంగిక దాడి కేసులో తుళ్లూరు మండలం వెంకటపాలెం ఎస్సీ కాలనీలో పాస్టర్‌గా పని చేస్తున్న నీలం కోటేశ్వరరావుకు 20 ఏళ్ల జైలు, రూ.లక్ష జరిమానా విధిస్తూ గుంటూరు పోక్సో కోర్టు ఇన్‌ఛార్జి న్యాయమూర్తి కె.నీలిమ సోమవారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం.. నీలం కోటేశ్వరరావు చుట్టుపక్కల గ్రామాల్లో పచ్చళ్లు, కొబ్బరినూనె అమ్ముతూ వెంకటపాలెంలో పాస్టర్‌గానూ పని చేసేవాడు. తాను కొత్తగా నిర్మించుకున్న

2లో

రూ.అరకోటి మద్యం ధ్వంసం

ప్రజాశక్తి గుంటూరు జిల్లాప్రతినిధి

ఎన్నికల సమయంలో స్వాధీనం చేసుకున్న అక్రమ మద్యం సీసాలను పోలీసులు సోమవారం సాయంత్రం నల్లచెరువు డంపింగ్ యార్డు వద్ద ధ్వంసం చేశారు. ఎస్పి ఎస్.సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో రూ.50 లక్షల విలువైన 24,031 మద్యం సీసాలను బుల్డోజర్ ద్వారా ధ్వంసం చేశారు. ఎస్పి మాట్లాడుతూ సాధారణ ఎన్నికల సమయంలో మద్యం అక్రమ రవాణా కేసుల్లో పలువుర్ని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు చెప్పారు.

శిథిల భవనం.. విద్యార్థుల్లో భయం..

ప్రజాశక్తి- మాచర్ల

పేదరికంలో పుట్టి, తమకున్న పరిమిత వనరులను ఉపయోగించుకుంటూ మంచి చదువులు చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఎంతో ఆశతో వచ్చిన విద్యార్థులు భయం.. భయంగా గడపాల్సి వస్తోంది. పట్టణంలోని శిథిలావస్థకు చేరిన ప్రభుత్వ సాంఘిక సంక్షేమశాఖ కళాశాల వసతి గృహంలో ప్రమాదం ఎప్పుడు, ఏరూపంలో వస్తుందోనని విద్యార్థులు ఆందోళన ఉన్నారు.

పల్నాడు జిల్లాలో అత్యంత వెనుకబడిన, నిరక్షరాస్యత శాతం అధికంగా వున్న ప్రాంతం మాచర్ల. మాచర్ల చుట్టుపక్కల గ్రామాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీల జనాభా అధికం. వీరిలో అధిక శాతం పేదరికంలో మగ్గుతున్నవారే. పేదరికం తొలగాలన్నా, సాంఘికంగా ఉన్నతంగా ఉండాలన్నా చదువు ఒక్కటే మార్గమని గ్రహించిన కుటుంబాలు కాయకష్టం చేసి తమ పిల్లలను ఉన్నత చదువులు చదివిస్తున్నారు. తల్లిదండ్రుల ఆశలను మోసుకుంటూ తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవటానికి మాచర్లకు వచ్చిన విద్యార్థులు కష్టాలు తప్పడం లేదు. వివిధ గ్రామాల్లోని బడుగు వర్గాల విద్యార్థులు మాచర్లలోని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లో

విద్యను అభ్యసిస్తున్నారు. వీరిలో 50 మంది వరకు స్థానిక ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ కళాశాల బాలుర వసతి గృహంలో ఉంటున్నారు. 1980లో నిర్మించిన ఈ భవనం శిథిలావస్థకు చేరింది. 6 గదులుంటే 4 గదుల్లో పెచ్చులూడి, వర్షపు నీరు లీకవుతోంది. భవనం చాలాచోట్ల నెర్రెలిచ్చింది. వరండా ప్రాంతం ప్రమాదకరంగా ఏంది. భవనంపై మొక్కలు మొలవడంతోపాటు ఇటీవల వానలకు భవనం నాని నీరు కారుతోవుంది. హాస్టల్ భవనం చుట్టుపక్కల, ఆవరణలో పిచ్చిమొక్కలు మొలచి, పాములకు నిలయంగా మారింది. భయం నిత్యం వెంటాడుతున్నా ఇక్కడే ఉండి చదువుకోవాల్సి వస్తోందని విద్యార్థులు వాపోతున్నారు. ప్రభుత్వం స్పందించి విద్యార్థులను వేరే వసతి గృహానికి మార్చాలని కోరుతున్నారు.

ఈ సమస్యపై హాస్టల్ వెల్‌ఫేర్ ఆఫీసర్ బేగ్‌ను వివరణ కోరగా ఈ భవనం పరిస్థితిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని, ప్రధానమంత్రి ఆవాస్‌యోజన కింద నూతన హాస్టల్ భవనం నిర్మాణానికి రూ.3 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. అయితే హాస్టల్ నిర్మాణానికి కాంట్రాక్టర్లు ఎవరూ ముందుకు రాలేదని, నిధులు ఎకౌంట్లలోకి రాకపోవటంతో పనులు ప్రారంభం కాలేదని తెలిపారు. ప్రస్తుతానికి ఇబ్బంది లేకుండా అన్ని జాగ్రత్తలూ తీసుకుంటున్నామని అన్నారు.

ప్రతిరైతునూ ఆదుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

నిరాశ్రయులయ్యారన్నారు. ఈ నష్టాన్ని జాతీయ విపత్తుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం వెంటనే పంట నష్టం అంచనా వేయాలని, పంటల బీమా గత సంవత్సరం రైతులకు చెల్లించాల్సిన ప్రీమియం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రకటించిన విధంగా అన్నదాత సుఖీభవ పథకం కింద ప్రతి రైతుకు రూ.20 వేల పెట్టుబడి సహాయాన్ని వెంటనే అందేలా చూడాలన్నారు. వ్యవసాయ మోటార్లకు విద్యుత్ మీటర్లు పెట్టే ప్రక్రియను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపసంహరించుకోవాలన్నారు. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.హరిబాబు మాట్లాడుతూ కౌలురైతులకు భూ యజమానితో సంబంధం లేకుండా గుర్తింపు కార్డులు ఇవ్వాలని, రుణాల మంజూరుతోపాటు, సబ్సిడీపై పరికరాలు అందించాలని కోరారు. పంటనష్టపోయిన కౌలురైతులకే పరిహారం అందించాలన్నారు. జిల్లా కార్యదర్శి కె.అజయ్ కుమార్ మాట్లాడుతూ రైతు సమస్యల పరిష్కారం కోసం జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామ సచివాలయాల్లో 16వ తేదీన వినతి పత్రాలు ఇస్తామని చెప్పారు. రైతులను ఆదుకునేందుకు జాతీయ విపత్తుగా ప్రకటించి, కేంద్రం సహాయం చేయాలన్నారు. కార్మిక హక్కులను హరించే నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, విశాఖ ఉక్కు ప్రైవేటుకరణ ఆపాలని కోరారు. ఈ అంశాలపై జిల్లా కేంద్రంలో మంగళవారం నిరసనలు చేపట్టనున్నట్లు చెప్పారు. సమావేశంలో రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు పాశం రామారావు, నాయకులు ఎం.శివసాంబిరెడ్డి, కె.వెంకటశివరావు, ఎం.శ్రీనివాసరెడ్డి, సిహెచ్.భాస్కరరావు, కె.ఈశ్వరరెడ్డి, బ్రహ్మేశ్వరరావు, కుమారి పాల్గొన్నారు.

బాలికపై లైంగిక దాడి - పాస్టర్‌కు 20 ఏళ్ల జైలు

(మొదటి పేజీ తరువాయి)

భవనంలో ప్రార్థనలు నిర్వహిస్తుండగా చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు ఆ ప్రార్థనలకు వస్తూ ఉండేవారు. ఆ కాలనీ లోనే ఉంటూ 9వ తరగతి చదువుతున్న ఓ బాలిక కూడా శని, ఆదివారాల్లో రాత్రి 8 నుంచి 10 గంటల మధ్య ప్రార్థనలకు వచ్చి పాటలు పాడుతూ కోటేశ్వరరావును తాతయ్య అని పిలుస్తూ ఉండేది. ఈ క్రమంలో 2017 నవంబర్ 18న ప్రార్థనలు పూర్తికాగానే అందరూ వెళ్లిపోగా బాలికను మాత్రం మైక్ సెట్, కింద పరిచిన దుప్పట్లను మడతపెట్టి సర్దేది. దీన్ని ఆసరాగా తీసుకున్న కోటేశ్వరరావు ఆ బాలికపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. భయంతో ఆమె ఈ ఘటనపై తల్లిదండ్రులకు చెప్పలేదు. అయితే ప్రార్థనలకు వెళ్లటం మానివేసింది. ప్రార్థనకు వెళ్లాలని తల్లి పదేపదే చెబుతుండటంతో మరో 10 రోజుల తర్వాత ఓసారి ప్రార్థనకు వెళ్లగా అప్పుడు కూడా కోటేశ్వరరావు ఆమెపై మరోసారి లైంగిక దాడికి యత్నించాడు. ఆమె తప్పించుకొని ఇంటికి చేరింది. నెలసరి రాకపోయినా రక్తహీనత వల్ల నెలసరి సక్రమంగా రాలేదని ఆమె తల్లి భావించింది. కొన్నాళ్లకు ఆ బాలిక తీవ్రమైన కడుపు నొప్పితో బాధ పడుతుండటంతో విజయవాడ ప్రభుత్వాసుపత్రికి తీసుకువెళ్లగా నాలుగవ నెల గర్భవతిగా వైద్యులు నిర్ధారించారు. దీంతో తల్లిదండ్రులు నిలదీయగా అసలు విషయం బయట పడింది. దీంతో కోటేశ్వ రరావుపై తుళ్లూరు పోలీసులు కేసు నమోదు చేశారు. బాలిక గర్భవతి కావడానికి కోటేశ్వరరావే కారణమని డీఎన్ఏ టెస్ట్‌లో తేలడంతో అప్పటి తుళ్లూరు సిఐ సిహెచ్ రవిబాబు కేసు దర్యాప్తు చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. ఏపీపీ కె.శ్యా మల ప్రాసిక్యూషన్ తరుపున వాదించారు. కోటేశ్వరరావు పై నేరం రుజువు కావడంతో శిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారు.

ఆళ్ల, ప్రజ్ఞాచారికి భారత సేవారత్న పురస్కారాలు

ప్రజాశక్తి తెనాలి : బెంగళూరుకు చెందిన సోమల రాజు ఫౌండేషన్ ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో సేవలందించిన వారికి ప్రతిష్టాత్మకంగా అందించే భారత సేవారత్న పురస్కారాలకు తెనాలికి చెందిన కవి ఆళ్ల నాగేశ్వరరావు, కొలకలూరుకు చెందిన సాహితీ రత్న నూతక్కి పూర్ణ ప్రజ్ఞాచారి ఎంపికయ్యారు. ఈనెల 14న బెంగళూరులో నిర్వహించే సంస్థ 12వ వార్షికోత్సవంలో పురస్కారాలను అందించనున్నట్లు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సోమల శివరామరాజు పంపిన ఆహ్వాన పత్రాలను అందుకున్నట్లు వారు తెలిపారు.

వరద ప్రభావిత గ్రామాలకు రూ.లక్ష చెక్కులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

కులమతాలకు, రాజకీయాలకు అతీతంగా ప్రజలకు సేవచేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వ పనిచేస్తుందని ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. వరదలతో నష్టపోయిన గ్రామ పంచాయతీలకు రూ.లక్ష చొప్పున చెక్కుల పంపిణీ కార్యక్రమం నరసరావుపేట పట్టణం వినుకొండ రోడ్డులోని జనసేన కార్యాలయంలో సోమవారం జరిగింది. ముఖ్య అతిథులుగా ఎంపీ, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ జిలాని హాజరై పంచాయతీ కార్యదర్శులకు, సర్పంచులకు చెక్కులను పంపిణీ చేశారు. జిల్లాలోని 15 గ్రామాలకు చెక్కులను అందజేశారు.

ప్రజాశక్తి - అమరావతి

స్థానిక ఎవిఆర్ కళ్యాణమండపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ మాట్లాడారు. నియోజకవర్గంలో 18 పంచాయతీలు పూర్తిస్థాయిగా 22 పంచాయితీలు పాక్షికంగా దెబ్బతిన్నట్లు తెలిపారు. 40 పంచాయితీలకు పవన్ కళ్యాణ్ రూ.లక్ష చొప్పున సాయం అందజేస్తుండడంతోపై కృతజ్ఞతలు తెలిపారు. నియోజవర్గంలో తన సొంత ఖర్చులతో సిసి కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అనంతరం ఆయా గ్రామాలకు చెక్కులను అందించారు. జనసేన రాష్ట్ర కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, ఉమ్మడి జిల్లా జనసేన అధ్యక్షులు గాదె వెంకటేశ్వర్లు, కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - విజయపురిసౌత్

భారీ వర్షాలకు, నష్టపోయిన గ్రామాలకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సొంత నిధి నుంచి అందించే రూ.లక్ష నష్ట పరిహారాన్ని ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయులు ద్వారా స్థానిక జనసేన నాయకులు సోమవారం అందుకున్నారు. వర్షాలకు నష్టపోయిన గ్రామాలు రాష్ట్రంలో 400 ఎంపికవగా మాచర్ల మండలం నుంచి విజయపురిసౌత్, ఏకనాంపేట గ్రామాలు ఎంపికయ్యాయి. విజయపురిసౌత్ జనసేన అధ్యక్షులు రాహుల్, ఉపాధ్యక్షులు చరణ్, కార్యదర్శి పండు చెక్కును అందుకున్నారు. ఈ మొత్తాన్ని వరద బాధితుల కోసం వినియోగించనున్నట్లు నాయకులు చెప్పారు.

అమరావతిలో చెక్కులు ఇస్తున్న ఎమ్మెల్యే ప్రవీణ్ తదితరులు

వరద ప్రభావిత ప్రాంతాల్లో తహశీల్దార్ పరిశీలన

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట మండలంలోని లింగంగుంట్ల, రాజుపాలెం గ్రామాల్లో తహశీల్దార్, లింగంగుంట్ల ప్రత్యేకాధికారి కె.వేణుగోపాల్ సోమవారం పరిశీలించారు. పంచాయతీ కార్యదర్శి కెవి. శివప్రసాద్ నుండి వివరాలు సేకరించి సహాయక చర్యలపై చర్చించారు. నరసరావుపేట పట్టణం ప్రకాష్ నగర్, షాలేంనగర్, బాపనయ్య నగర్, విద్యానగర్, గాంధీనగర్ నుండి వస్తున్న మురుగు, వర్షపునీరు రాజుపాలెం ఎస్సీ కాలనీ వైపు రావడాన్ని ఆయన పరిశీలించి ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి సారించాలన్నారు. తక్షణ సహాయక చర్యలపై జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు యాదల మహనందరెడ్డి, గంగుల పెద్దిరెడ్డి, మండాది ప్రభుదాసు, కాలనీ వాసులు తదితరులు ఉన్నారు.

మాట్లాడుతున్న దరువూరి శ్రావ్య

ఎంఎం ఫిజియోథెరపీ కాలేజీలో వరల్డ్ ఫిజియోథెరపీ డే

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఫిజియోథెరపీపై అవగాహన ఉండి ఆయా శరీర రుగ్మతలకి ఫిజియోథెరపీ విధానంలో చికిత్స పొందడం ఆరోగ్య పరంగా మంచి మార్గమని నెల్లూరి హాస్పిటల్ అధినేత డాక్టర్ నెల్లూరి రమేష్ అన్నారు. ప్రపంచ ఫిజియోథెరపీ దినోత్సవం సందర్భంగా నరసరావుపేట మండలం కేసనపల్లి పరిధిలో గల ఎంఎం ఫిజియోథెరపీ కళాశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సుకు కళాశాల చైర్మన్ మేదరమెట్ల రామశేషగిరిరావు అధ్యక్షత వహించారు. డాక్టర్ నెల్లూరి రమేష్ మాట్లాడుతూ ఫిజియోథెరపీ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. కళాశాల డైరెక్టర్ దరువూరి శ్రావ్య మాట్లాడుతూ సదస్సు ఎంఎం కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపీ మరియు పారా మెడికల్ కాలేజ్ సంయుక్తంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఫిజియోథెరపీ వైద్య విధానం యొక్క ఆవశ్యకత విద్యార్థులకు వివరించేందుకు సదస్సు ఏర్పాటు చేశామన్నారు. ఇతర అతిథులు మాట్లాడుతూ మెడిసిన్ జీవితాన్ని ఇస్తుందని కానీ ఫిజియోథెరపీ నాణ్యమైన జీవితాన్ని ఇస్తుందని శరీరాన్ని ఆరోగ్యంగా ఫిట్‌గా ఉంచడంలో ఫిజికల్ థెరపిస్ట్‌లు ముఖ్యమైన పాత్ర పోషిస్తారన్నారు. ఫిజికల్ థెరపీ విధానంలో చికిత్స అనేక వ్యాధులను నయం చేస్తుందని, రోగిలో గాయాలను వైకల్యాలను దెబ్బతిన్న శరీర భాగాన్ని క్రియాత్మకంగా తయారు చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫార్మసి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.ప్రసాద్‌రావు, ఫిజియోథెరపీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.కె రేష్మ, పారామెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ ప్రత్యూష, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

కనిపించకుండా పోయిన మహిళ మృతి

ప్రజాశక్తి- మాచర్ల

స్థానిక నెహ్రూనగర్ రెండవలైనులో నివాసం వుంటున్న వాసంశెట్టి లక్ష్మీ (38) వినాకచవితి పండుగ రోజు ఇంట్లో నుండి కనిపించకుండా వెళ్లిపోయింది. భర్త రామకృష్ణ లారీ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. కనిపించకుండా పోయిన లక్ష్మీ కోసం బంధువులు మూడ్రోజుల నుండి వెతుకులాడుతున్నారు. సోమవారం లక్ష్మీ మృతదేహం బుగ్గవాగు డ్యాం రిజర్వాయర్‌లో తేలడంతో లక్ష్మీ నాగార్జునసాగర్ కుడి కాల్వలో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లుగా భావిస్తున్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. లక్ష్మీకి ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. ఆత్మహత్యకు కారణాలు ఏమిటనేది బయటకు రాలేదు.

IN THE COURT OF THE 13 TH ADDL DISTRICT JUDGE COURT, NARASARAOPET.
MVOP NO.13/2023.

Chelli Prakasha Rao @ Chelli Prakash ..... Petitioner

And

1) Surisetti Ananda Kumar (age 20y) S/o Praveen Kumar, Prathipadu Village & Mandal, Guntur Dist.
2) Rajanala Rama devi D/o Sivarama Krishna murthy, R/o D.No: 10-69, Behind Old Post Office Street, Prathipadu Village & Mandal, Guntur Dist ... Respondants

పై నెం. MVOP లో మీకు ఎన్నిసార్లు కోర్టు వారి ఉత్తరంలో ప్రకారం MVOP నోటీసులు పంపించినను మీకు ఈ MVOP వ్యవహారం తెలిసి కూడా సదరు MVOP నోటీసులు తీసుకోకుండా కాలయాపన చేయు చున్నారు కనుక ఈ పేపర్ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది సదరు పైకోర్టు వారి ఎదుట ది. 29-09-2024వ తేదీన ఉదయం 10:30 ని.లకు మీరు స్వయంగా కానీ మీ న్యాయవాది గారి ద్వారా కానీ హాజరై మీకు గలక్షేపణం తెలుపుకొనగలరు లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించబడును.

ఇట్లు.
G. Ravi Gandhi,
Advocate for Plaintiff,
Narasaraopet.

మహారాజశ్రీ తెనాలి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
I.A. No. 259/2023 in O.S. 237/2016

బిట్వీన్:
Bank of India, Cherchupet Branch, Rep by its Branch Manager, Tenali. .... పిటీషనర్ / వాది

ఎదిరి

Mannava Appa Rao and others .... రెస్పాండెంట్స్ / ప్రతివాదులు

To,
R1 : Mannava Appa Rao, S/o Venkateswara Rao, Pedakurapadu Village & Mandal, Guntur District.

పై నెంబరులో పిటీషనర్ మీపై సదరు కోర్టులో ఫైనల్ డిక్రీ నిమిత్తం పిటీషను దాఖలు చేసియు న్నందున మీ హాజరు నిమిత్తం ది. 01-10-2024వ తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, మీ తరపు న్యాయవాది ద్వారా గానీ శ్రీ కోర్టువారి యెదుట హాజరై మీ ఆక్షేపనలు తెలుపుకొన వలెను. లేనియెడల సదరు పిటీషన్‌ను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)
వాయిదా : 01-10-2024

దరిశి శివకోటేశ్వరరావు,
పిటీషనర్ / వాది తరపు అడ్వకేట్,
తెనాలి. సెల్ నెం: 94406 31520

GENERAL NOTICE
IN THE COURT OF THE HON'BLE ADDITIONAL CIVIL JUDGE, (SENIOR DIVISION) : TENALI
DEBTOR I.P. 27 /2024

Daivala Sambasiva Rao ....Petitioner/ Debtor

Vs.

1. Kosana Srinivasa Rao s/o Venkateswarlu, Tenali
2. Kosana Sankara Rao s/o Adi narayana,.
3. Alapati Anil S/o Vishnu Munthy, cherukupalli
4. Manepalli Subba Rao s/o Lakshmi Kantha Rao,
5. Bondalapati Koteswara Rao S/o Panduranga Rao,
6. Amirineni Venkateswara Rao S/o Krishna Murthy
7. P. Dinakar Slo Subba Rao Repalle
8. M/s. Annapuma Iron & Cement Traders, Tenali. Prop. Purnachandra Rao, Tenali
9. Yarlagadda Madhava Rao S/o Muktheswara Rao
10. Yarlagadda Tilak Sai Gopi Krishna S/o Venkateswarlu,
11. Tadavarthi Krishna Kumari w/o Radhakrishna, Repalle
12. Chukkapalli Satyanarayana S/o Sambasiva Rao, Tenali
13. Chukkapalli Seetha w/o Satyanarayana, Tenali
14. S. Krisna Kumar w/o Sitharamaiah,Tenali
15. Adusumalli Krishna Mohan s/o Venkateswara Rao
16. Manepalli Praveen w/o Lakshmi Kanth, Bhattiprolu,
17. Manepalli Lakshmikanth S/o Subba Rao, Bhattiprolu
18. Tadavarthi Radhakrisma S/o vijaya Kumar, Repalle
19. Raavi Dhana Lakshmi wlo Krishna Mohan. Tenali
20. Mungara subba Rao S/o Rama Rao. Athota
21. Akula Balaji S/o Punnaiah Repalle
22. Devineni suresh S/o Siva Ram Prasad Repalle
23. Pulagam Sreeramulu s/o Manikya Rao, Burripalem,
24. sk. subhani S/o Karimulla, Tenali
25. A. Srinivasa Rao, Prop. of sridhar Super Market Tenali

.... Respondents/ Creditors

పై నెంబరు ఐ.పి.లో పిటీషనరు తనను ఇన్సాల్వెంట్గా డిక్లేర్ చేయమని కోరుచూ పిటీషను దాఖలు చేయగా, సదరు పిటీషనుపై ఎవరికైనా అభ్యంతరములు వుంటే తెలుపుకోమని శ్రీ కోర్టువారు జనరల్ నోటీసుకు ఆర్డరు వేస్తూ మీ హాజరు నిమిత్తము ది.4 -10 -2024వ తేదీకి వాయిదా వేసి యున్నారు. సదరు వాయిదారోజు ఉదయం 10-30 ని॥ లకు మీరు స్వయంగా గాని, మీ తరపు న్యాయవాది ద్వారా గాని శ్రీ కోర్టు వారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటీషన్ను మీ పరోక్షమున విచారించి, తీర్మానించబడునని యావన్మందికి తెలియచేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)
వాయిదా:: 4-10-2024.

G. Sailes Baby
పిటీషనర్ తరపు అడ్వకేట్
తెనాలి
సెల్ నెం. 9290501444

దావా సమన్లు
మహారాజశ్రీ గుంటూరు 2వ అదనపు సివిల్ జడ్జి(సీనియర్ డివిజన్)వారి కోర్టులో.
O.S.No:26/2017

బిట్వీన్:
పంద్రంగి పూర్ణ చంద్ర రావు వగైరాలు ...వాదులు
మరియు
పంద్రంగి అంకమ్మ వగైరాలు ...ప్రతివాదులు
టు,
డి-11: ఇమ్మడబత్తుని ప్రియాంక, తండ్రి.రేణుకయ్య, నివాసం.పోస్టు ఆఫీసు ప్రక్కన, ముస్లిం బజారు, వైకుంఠపురం, అమరావతి మండలం, గుంటూరు జిల్లా, ప్రస్తుతం పల్నాడు జిల్లా-522020

పై నెంబరు దావాలో 11వ ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు Substitute Service ద్వారా పేపరులో ప్రకటన ద్వారా తెలియపరచమని ఆర్డరు వేయగా, సదరు ఆర్డరు ప్రకారము మీరు ది: 21-10-2024న ఉ. గం.10-30 ని.లకు పై తెలిపిన కోర్టునకు మీరు స్వయంగా కాని, మీ తరపు అడ్వకేటు ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియ పరచుకొన వలయును. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని తెలియపరచడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:21-10-2024

జూపూడి రంగ రాజు,
జూపూడి యజ్ఞదత్,
వాదులు తరపు అడ్వకేట్స్, రైలుపేట
గుంటూరు. సెల్:9618398390

మహారాజశ్రీ బాపట్ల ప్రిన్సిపల్ (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
I.P.No. 3/2024

ఎదిరి:
సంకటి వెంకట శేషమ్మ. ...పిటీషనరు
మరియు
పసుపులేటి శ్రీనివాసరావు & వగైరాలు ...రెస్పాండెంట్స్
టు,
R-5 : శ్రీ మతి పగడాల సువర్చల, భర్త .పగడాల సాంబ శివరావు ,హిందువు వయస్సు 32 సం.రాలు, గృహిణి, నివాస డోర్ నెం. 6-85 కార్నెపాడు గ్రామము, వట్టి చెరుకూరు మండలం.
గంటూరు జిల్లా, గుంటూరు జె.సి.జె.సి

పై నెంబరు I.P.No.3/2024 లో పిటీషనరు అయిన శ్రీమతి సంకటి వెంకట శేషమ్మగారు 1వ రెస్పాం డెంట్ అయిన పసుపులేటి శ్రీనివాసరావును ఇన్ సాల్వెంట్ గా తీర్మానించి పిటీషన్ షెడ్యూలు దాఖలా ఆస్తిని 6వ రెస్పాండెంట్ గారిని స్వాధీనం చేసుకొని పిటిషనర్ మొక్క ప్రోనోట్స్ బాకీ చెల్లించ వలసిందిగా దాఖలు చేయగా శ్రీ కోర్టువారు మీ యొక్క అభ్యంతరాలు తెలుపుకొనుటకు మీకు చాలా పర్యాయములు నోటీసులు పంపగా మీరు శ్రీ కోర్టు వారి నోటీసులు తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారని శ్రీ రోజు వారు భావించి మీ యొక్క నోటీసును ఈ పేపరు పబ్లికేషన్ ద్వారా తెలియచేయవలసిందిగా ఆదేశించి యున్నారు. కావున మీరు ది: 04-10-2024 ఉదయం 10.30 గం.లకు శ్రీకోర్టు వారి యెదుట స్వయంగా గానీ, ప్లీడరు గారి ద్వారా గానీ హాజరై మీకున్న అభ్యం తరములను తెలియజేసు కొనవలయు.లేనిచో మీ పరోక్షంలో విచారించి తీర్మానించేదరని తెలియజేయట మైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)

ఇట్లు
మల్లెల ఈరేసు,
దాంద్రపాటి నాసరమ్మ,
అడ్వకేట్స్ & నోటరీ, పొన్నూరు- 522124,
Cell No:9440518613

మహారాజశ్రీ నరసరావుపేట ప్రిన్సిపల్ సీనియర్ సివిల్‌జడ్జి సీనియర్ డివిజన్ వారి కోర్టులో
E.P. No. 60/2022 Dispute No. 08/2016

Between
M/s వెంకట తిరుమల చిట్‌ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్, నరసరావుపేట. ...DHR/ Petitioner
Vs
తాటికొండ రమేష్ మరియు ఇతరులు
... JDRs/ Respondents
JDR-2 : కత్తుల రాంబాబు తండ్రి : కోటయ్య, వయస్సు 42 సం॥లు, ఫ్లాట్ నెం. 405, కావేరి టవర్స్, శ్రీనివాసనగర్, నరసరావుపేట, పలనాడు జిల్లా.
JDR-4 : కత్తుల ఇందిర, భర్త : రాంబాబు, వయస్సు 36 సం॥లు, ఫ్లాట్ నెం. 405, కావేరి టవర్స్, శ్రీనివాసనగర్, నరసరావుపేట, పలనాడు జిల్లా.

పైన తెలియపరచిన Dispute No. 08/2016 కు సంబంధించి వెంకట తిరుమల చిట్‌ఫండ్ కంపెనీ వారు మీపై నరసరావుపేట ప్రిన్సిపల్ సీనియర్ సివిల్‌జడ్జి సీనియర్ డివిజన్ వారి కోర్టులో ఇ.పి. దాఖలు చేసియున్నారు. ఇందుకు సంబంధించి మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు జారీ చేసినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందు వలన పై నెంబరు E.P. 60/2022లో మీకు Under section 21, Rule 22 CPC ప్రకారం నోటీసులు జారీ కాగలందులకు గాను ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయ వలసినదిగా కోర్టువారు ఆర్డరు వేసినారు. కావున మీరు ది. 27-9-2024వ తేదీన ఉదయం 10-30 గం.లకు నరసరావుపేట ప్రిన్సిపల్ సీనియర్ సివిల్‌జడ్జి సీనియర్ డివిజన్ వారి కోర్టులో హాజరయి మీకు గల ఆక్షేపణలు స్వయంగా గానీ, లేక మీ తరపు న్యాయవాది ద్వారా గానీ తెలియజేసుకొన గలరు. లేనియెడల మీకు వ్యతిరేకంగా తీర్మానించబడునని తెలియజేయడమైనది.

వాయిదాతేది : 27-9-2024
నరసరావుపేట, పలనాడుజిల్లా.

ఇట్లు
డిహెచ్‌ఆర్ / పిటీషనర్ తరపు న్యాయవాది
ముత్తవరపు వెంకటేశ్వర్లు చౌదరి

పల్నాడు జిల్లా ఈపూరు మండలంలోని కొచ్చర్ల, శ్రీనగర్, వనికుంట గ్రామాల వద్ద రోడ్లపై గుంతలను కంకర, మట్టితో ఎస్ఐ ఎం.ఉమా మహేశ్వరరావు సోమవారం పూడ్పించారు. గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

మహారాజశ్రీ గుంటూరు 3వ అదనపు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
ఓ.యస్. నెం. 1541/2023

బిట్వీన్ :
ఊరే లక్ష్మి .....వాది
వర్సెస్
పేరేంచర్ల శివయ్య వగైరాలు .... ప్రతివాది
ప్రతివాది నెం 3 : దాచేపల్లి మల్లేశ్వరి, భర్త : శ్రీనివాసరావు, ఆర్/ఓ డోర్ నెం. 4-86/2, ఎనమదల గ్రామం, ప్రత్తిపాడు మండలం, గుంటూరుజిల్లా.

పై నెంబరు గల దావాలోని వాది పై తెల్పబడిన ప్రతివాదులపై దావా షెడ్యూలు ఆస్తులపై భాగపంపిణీ కోరుతూ దావా దాఖలు చేసుకొని ఉండివున్నది. సదరు దావాలో మీ యొక్క హాజరు నిమిత్తం ది. 23-09-2024వ తేదీకి శ్రీ కోర్టువారి యెదుట వాయిదా అయివున్నది. వాయిదాతేది : నాటికి మీరు పై తెల్పబడిన కోర్టులో స్వయంగా గానీ, వకీలు గారి ద్వారా గానీ ఉదయం 10-30 గం.లకు హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనిచో మీ పై దావా వ్యవహారము పరోక్షంగా తీర్మానించబడునని యిందుమూలంగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదాతేది : 23-9-2024
గుంటూరు.
ది.09-09-2024

శ్రీ బి.అమరయ్య నాయక్
(వాది తరపు న్యాయవాది)
సత్తెనపల్లి.

In The Court of The Senior Civil Judge : Kavali
E.P.No. 2 / 2023
N.O.S.No.656/2010

Between :
N. Soujanya - D.Hr
Vs
V.Narayanamma - J.Drs
and others

Notice

To
JDR1. Smt **Virigineni Narayanamma,** W/o Late **Kondaiah,**
JDR2. **Virigineni Tirupathi Naidu** @ **Shambabu,** S/o Late **Kondaiah,**
JDR3. **Virigineni Rambabu,** S/o Late **Kondaiah,** J.Drs 1 to 3 are residents of Flat No.304, Brundavanam residency, Chandramouli Nagar, Gunturu. అను వారికి

ఈ నెంబరున డి.హెచ్.ఆర్ మీపై ఇ.పి. దాఖలు చేసియున్నందుకు మీకు నోటీసు నిమిత్తం నిమిత్తం **తే23-09-2024** దికి వాయిదా వేయబడి యున్నది. ఆదినము పగలు **10.30 గంటలకు** పై కోర్టు వారి యెదుట మీరు హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమందు ఎక్స్‌పార్టీగా తీర్మానించబడును.

యన్.యస్.కిరణ్ కుమార్
డి.హెచ్.ఆర్ తరపు న్యాయవాది, కావలి.

IN THE COURTY OF THE AP CO-OPERATIVE TRIBUNAL AT VIJAYAWADA
E.A. NO. 01/2024 IN E.P. NO. 02/2014 IN O.P. NO. 10/2008

Between :
The Kakatiya Mutually Aided Thift and Credit Co-Operative Society Ltd., Kothapet, Tenali, Guntur District.
.... Petitioner / D.H.R.
AND
Nagamothu Venkateswara Rao, S/o Nageswara Rao, D.No. 2-32, Sangam Jagarlamudi Post, Tenali Mandal, Guntur District. ... JDr/ Respondent

పై నెంబరు గల ఇ.పి.లో డి.హెచ్.ఆర్. అయినటువంటి సొసైటీ వారు జెడిఆర్ అయినటువంటి మీ మీద రావలసిన బాకీ నిమిత్తం సదరు పై కోర్టులో చెక్కు పిటీషన్ వేసియున్నారు. సదరు శ్రీ కోర్టువారు ఎన్ని సమనులు పంపిననూ అందుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు పేపరు పబ్లికేషన్‌కు ఉత్తర్వులు జారీ చేసియున్నారు. కావున మీరు ది. 10-10-2024వ తేదీ ఉదయం 10-30 గం.లకు శ్రీ కోర్టువారి ఎదుట స్వయంగా గానీ, లేదా ప్లీడరుగారి ద్వారా గానీ హాజరై ఏమైనా క్షేపణలు వున్న యెడల తెలుపుకొన గలరు. లేదా పై నెంబరు పిటీషన్ మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

ఎం.పరమేశ్వరరావు, బి.కాం., ఎల్ఎల్.బి.,
న్యాయవాది,
కాటూరివారి వీధి, మాచవరం డౌన్,
విజయవాడ. సెల్ నెం : 9390606066

దావా సమన్లు
IN THE COURT OF THE HON'BLE PRL.CIVIL JUDGE(JUNIOR DIVISION):: GUNTUR
O.S. No.782/2020

State Bank of India, RACPC, Guntur(Previously State Bank of Hyderabad, Gujjanagundla Branch, Guntur amalgamated into State Bank of India) Rep. by its Manager - Recovery
...Plaintiff
And
Mattipudi Hymavathi& Another
..... Defendants
To.
D-1: Maddula Chandu, S/o. Rama Rao, R/o. # 3840, MIG Phase-II, Vidyuth Nagar, Ramachandrapuram, Hyderabad.
D-2: Maddula Srinivasa Rao, S/o.Bhimasankara Rao, R/o. # 8-9-125, 2nd Line, Nehru Nagar, Guntur

పై నెంబరు దావాలో ప్రతివాదులు అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:23-09-2024 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం తీర్మానించ బడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:23-09-2024

కె.వి.ఆర్.హెచ్.ప్రసాద్,
వాది తరపు అడ్వకేట్,
రవీంద్ర నగర్, గుంటూరు.

దావా సమన్లు
IN THE COURT OF THE HON'BLE PRL.CIVIL JUDGE(JUNIOR DIVISION):: GUNTUR
OS No:1476/ 2022

Between:
State Bank Of India, SMEC, Guntur, Rep.by its Chief Manager ...Plaintiff
And
Nelaturi China Koteswara Rao, Proprietor, Rony Wood Carving Works & Wood Furniture Works ..... Defendant
To.
Nelaturi China Koteswara Rao, Proprietor, Rony Wood Carving Works & Wood Furniture Works, W/O Siva Chakravarthi, R/o. # 5-183 (Old), # 104-8-1344 (New), Poleramma Temple Side, Etukuru Road, Guntur .

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:27-09-2024 కి వాయిదా వేసినారు. కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం తీర్మానించ బడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:27-09-2024

కె.వి.ఆర్.హెచ్.ప్రసాద్,
వాది తరపు అడ్వకేట్,
రవీంద్ర నగర్, గుంటూరు.

దావా సమన్లు
IN THE COURT OF THE HON'BLE PRL.CIVIL JUDGE(JUNIOR DIVISION):: GUNTUR
OS No:1235/ 2021

Between:
State Bank Of India, SMEC, Guntur, Rep.by its Chief Manager ....Plaintiff
And
M/s Markwell Glass and Tile Industry Rep. by its Proprietor Shaik Lal Basha
..... Defendant
To.
M/s Markwell Glass and Tile Industry Rep. by its Proprietor Shaik Lal Basha, R/o. S9,S10 & Ground Floor, Block No.A4, 132, Opp, Kailasagiri Temple Road, Nallapadu, Guntur.

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:23-09-2024 కి వాయిదా వేసినారు. కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం తీర్మానించ బడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:23-09-2024

కె.వి.ఆర్.హెచ్.ప్రసాద్,
వాది తరపు అడ్వకేట్,
రవీంద్ర నగర్, గుంటూరు.

దావా సమన్లు
IN THE COURT OF THE HON'BLE PRL.CIVIL JUDGE(JUNIOR DIVISION):: GUNTUR
O.S. No.491/2019

State Bank of India, RACPC, Guntur Rep. by its Manager – Recovery ...Plaintiff
And
Mattipudi Hymavathi& Another
...Defendants
To.
D-1: Mattipudi Hymavathi, D/o. Sivannarayana,
D-2: Mattipudi Sivannarayana, S/o. Sambaiah,
Both are R/o. # 4-5-154, 3rd Line, Koritepadu, Guntur.

పై నెంబరు దావాలో ప్రతివాదులు అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:27-09-2024 కి వాయిదా వేసినారు. కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం తీర్మానించ బడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:27-09-2024

కె.వి.ఆర్.హెచ్.ప్రసాద్,
వాది తరపు అడ్వకేట్,
రవీంద్ర నగర్, గుంటూరు.

దావా సమన్లు
IN THE COURT OF THE HON'BLE PRL.CIVIL JUDGE(JUNIOR DIVISION):: GUNTUR
OS No:130/ 2023

Between:
State Bank Of India, SMEC, Guntur, Rep.by its Chief Manager ....Plaintiff
And
Pullagura Jyothi Maha Lakshmi
.... Defendant
To.
Pullagura Jyothi Maha Lakshmi, W/o. China Dibbajah, R/o. #6-67, Thurakapalem, Guntur

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:30-09-2024 కి వాయిదా వేసినారు. కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం తీర్మానించ బడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:30-09-2024

కె.వి.ఆర్.హెచ్.ప్రసాద్,
వాది తరపు అడ్వకేట్,
రవీంద్ర నగర్, గుంటూరు.

దావా సమన్లు
IN THE COURT OF THE HON'BLE PRL.CIVIL JUDGE(JUNIOR DIVISION):: GUNTUR
O.S. No.490/2019

State Bank of India, RACPC, Guntur Rep. by its Manager - Recovery ...Plaintiff
And
Mudhigonda Naga Malleswari...Defendant
To.
Mudhigonda Naga Malleswari, W/o. Venkata Rao, R/o. Flat No. F7, 1st Floor, Block No.10, Rajiv Gruha Kalpa, Adavithakkellapadu, Guntur.

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:23-09-2024 కి వాయిదా వేసినారు. కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం తీర్మానించ బడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:23-09-2024

కె.వి.ఆర్.హెచ్.ప్రసాద్,
వాది తరపు అడ్వకేట్,
రవీంద్ర నగర్, గుంటూరు.

దావా సమన్లు
IN THE COURT OF THE HON'BLE PRL.CIVIL JUDGE(JUNIOR DIVISION):: GUNTUR
O.S. No.630/2023

State Bank of India, RACPC, Guntur Rep. by its Manager – Recovery ...Plaintiff
And
Pavuluri Aruna & Another .....Defendants
To.
D-1: Pavuluri Aruna, W/o.Suresh Babu,
D-2: Pavuluri Suresh Babu, S/o. Koteswara Rao, Both are R/o. Flat No.505, Karthikeya Residency, Pragathi Nagar, Thurakapalem, Guntur.

పై నెంబరు దావాలో ప్రతివాదులు అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:26-09-2024 కి వాయిదా వేసినారు. కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:26-09-2024

కె.వి.ఆర్.హెచ్.ప్రసాద్,
వాది తరపు అడ్వకేట్,
రవీంద్ర నగర్, గుంటూరు.

దావా సమన్లు
IN THE COURT OF THE HON'BLE PRL.CIVIL JUDGE(JUNIOR DIVISION):: GUNTUR
OS No:77/ 2023

Between:
State Bank Of India, SMEC, Guntur, Rep.by its Chief Manager ....Plaintiff
And
Karumuri Rama Devi ..... Defendant
To.
Karumuri Rama Devi, W/o. Issak, R/o. #26-36-337, 11th Line, Sivaram Nagar, Guntur.

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:25-09-2024 కి వాయిదా వేసినారు. కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం తీర్మానించ బడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:25-09-2024

కె.వి.ఆర్.హెచ్.ప్రసాద్,
వాది తరపు అడ్వకేట్,
రవీంద్ర నగర్, గుంటూరు.

దావా సమన్లు
IN THE COURT OF THE HON'BLE PRL.CIVIL JUDGE(JUNIOR DIVISION):: GUNTUR
OS No:192/ 2023

Between:
State Bank Of India, SMEC, Guntur, Rep.by its Chief Manager ....Plaintiff
And
Suddapalli Swapna .... Defendant
To.
Suddapalli Swapna, W/o.Suddapalli Rajesh Babu, #8-124, Ward No.60, Bonthapadu, R/O Guntur and Guntur

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:23-09-2024 కి వాయిదా వేసినారు. కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం తీర్మానించ బడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:23-09-2024

కె.వి.ఆర్.హెచ్.ప్రసాద్,
వాది తరపు అడ్వకేట్,
రవీంద్ర నగర్, గుంటూరు.

పొలం, స్థలం కాజేయాలని చూస్తున్నారు..

అర్జీలు స్వీకరిస్తున్న పల్నాడు కలెక్టర్ అరుణ్‌బాబు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ప్రకృతి విపత్తులు నెలకొన్నప్పుడు క్షేత్ర స్థాయిలో ఉండే గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది చురుగ్గా పనిచేయాలని పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు చెప్పారు. పల్నాడు జిల్లా కేంద్రమైన కలెక్టరేట్‌లో సోమవారం గ్రీవెన్స్‌కు ముందు అధికారులతో సమావేశమయ్యారు. సచివాలయ సిబ్బంది కార్యాలయాల్లో ప్రజలకు అందుబాటులో ఉన్నపుడే రాబోయే ప్రమాదాలను గుర్తించే అవకాశం ఉంటుందన్నారు. భారీ వర్షాలు కురిసిన గ్రామాల్లో ప్రజా సమస్యలపై స్పందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన సచివాలయ సిబ్బందిపై చర్యలు తీసుకోనున్నామని చెప్పారు. మండల స్పెషల్ ఆఫీసర్లు ఎప్పటికప్పుడు సచివాలయాలను తనిఖీ చేసి సిబ్బంది కార్యాలయ విధుల్లో క్రమం తప్పకుండా హాజరై, ప్రతి రోజూ మూడు పూటలా అటెండెన్స్ వేసేలా చూడాలన్నారు. రానున్న రెండు రోజులూ వర్ష సూచనలున్న నేపథ్యంలో అధికారులంతా అప్రమత్తంగా వ్యవహరించాలలని, వర్షం-వరద ప్రభావిత ప్రాంతాల్లో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ఇప్పటికే ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌ల ద్వారా పరిస్థితిని మండల స్పెషల్ ఆఫీసర్లు పర్యవేక్షించాలన్నారు. అనంతరం నిర్వహించిన గ్రీవెన్స్‌లో ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ప్రతిఅర్జీని క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణీత సమయంలోగా నిబంధనల ప్రకారం పరిష్కరించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, డీఆర్వో వినాయకం, జిల్లా అధికారులు, డీఎల్డీవోలు పాల్గొన్నారు.

ఆస్తిని కాజేసి తల్లిపై వేధింపులు

తల్లికి చెందిన పొలం, బంగారం, నగదు సోదరుడు కాట్రగడ్డ వెంకటేశ్వర్లు సహాయంతో కాజేసిన సోదరి ఎనిగండ్ల లక్ష్మీ తల్లిని నిర్లక్ష్యం చేస్తోందని నకరికల్లు మండలం నెమలిపురినికి చెందిన కాట్రగడ్డ శ్రీనివాసరావు ఫిర్యాదు చేశారు. అన్నం కూడా పెట్టకుండా వేధిస్తోందని, దీనిపై అనేక మార్లు నకరికల్లు పోలీసులకు ఫిర్యాదు చేసినా ప్రయోజనం కలగలేదని చెప్పారు.సోదరి పేరిట తల్లి చేసిన పొలం రిజిస్ట్రేషన్ రద్దు చేయాలని కోరారు. తాను స్థానికంగా ఉండకపోవడాన్ని అలుసుగా తీసుకుని కన్నతల్లి అని కూడా చూడకుండా వేధిస్తున్నారని చెప్పారు.

పొలం కాజేసే పన్నాగంలో విఆర్ఒ పాత్ర

తరతరాలుగా వారసత్వంగా అనుభవిస్తున్న తన పొలం కొంత కాజేయలని పన్నాగం పన్నిన సమీప బంధువు నరసింహారావుకు విఆర్ఒ షేక్ బికారి సహకరిస్తున్నారని రాజుపాలెం మండలం నెమలిపురికి చెందిన తల్లి కొడుకులు కొరకూటి సౌభాగ్యమ్మ, వీరాంజనేయులు ఫిర్యాదు చేశారు. బంధువుల పొలం సర్వే చేయకుండా తన పొలం మాత్రం సర్వే చేసి రికార్డుల ప్రకారం 50 సెంట్లు ఉండాల్సిన భూమిలో 3 సెంట్లను తొలగించి ఇబ్బందులు పెడుతున్నారని చెప్పారు. దీనిపై తహశీల్దార్‌ను సంప్రదించినా న్యాయం జరగలేదన్నారు.

స్థలం కోసం దౌర్జన్యం

పిడుగురాళ్ల లెనిన్ నగర్‌లో ప్రభుత్వం 20 ఏళ్ల క్రితం ఇచ్చిన స్థలంలో నివాసం ఏర్పాటు చేసుకు న్నామని, కొన్నేళ్ళ క్రితం భర్త మృతి చెందడంతో కుటుంబ పోషణ కోసం ఇతర ప్రాంతానికి వలస వెళ్లగా సమీప బంధువు స్థలం కాజేయాలని చూస్తున్నారని రాజుపాలెం మండలం చౌటపాపా యపాలేనికి చెందిన బి.మార్తమ్మ ఫిర్యాదు చేశారు. స్థానికురాలైన షేక్ సాబీరాతో కలిసి దౌర్జన్యం చేస్తున్నారని, దీనిపై విచారణ జరిపి న్యాయం చేయాలని కోరారు.

పొలం కాజేయాలని వైసిపి నాయకుల నకిలీ పత్రాలు

నాగార్జున సాగర్ ప్రాజెక్టు నిర్మాణం కింద పోయిన 5 ఎకరాల భూమికి బదులు 2.50 ఎకరాలను పరిహారంగా ఇచ్చి తన తండ్రికి 1968 హక్కులు కల్పించారని, తండ్రి నుండి వారసత్వంగా అనుభవి స్తుండగా 2020లో మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి అనుచరులు వడితే మునినాయక్, బాణావత్ శివ కుమార్ నాయక్ నకిలీ పత్రాలు సృష్టించి ఇబ్బందులు పెడుతున్నారని మాచర్ల మండలం ఏకోనాంపేటకు చెందిన బాణావత్ లక్ష్మానాయక్ ఫిర్యాదు చేశారు.

పింఛను ఇప్పించండి

20 ఏళ్ళ క్రితం పొలంలో వ్యవసాయ పనులు చేస్తుండగా విద్యుత్ తీగ తెగి తలపై పడడంతో షాక్ గురయ్యానని, తల సగ భాగం దెబ్బతినగా శరీరం కాలిపోయిందని నరసరావుపేట మండలం గురవాయపాలెం గ్రామానికి చెందిన జొన్నగడ్డ సిద్దయ్య ఫిర్యాదు చేశారు. ఇప్పటి వరకు ఆరోగ్య పరంగా ఎటువంటి ఇబ్బందులు లేకపోవడంతో కొద్దిపాటి పొలాన్ని సాగు చేసుకొని కుటుంబాన్ని పోషించుకున్నానని, ఇటీవల ఆరోగ్య సమస్యలు తలెత్తి కుటుంబ పోషణ భారంగా మారిన నేపథ్యంలో తనకు వికలాంగ పింఛను మంజూరు చేయాలని కోరారు.

డీలర్‌షిప్ ఇచ్చినా రేషన్ ఇవ్వలేదు..

తనను రేషన్ డీలర్‌గా నియమిస్తూ రెవెన్యూ అధికారులు గతనెల ఉత్తర్వులిచ్చినా సరుకులు మాత్రం ఇవ్వలేదని మండల కేంద్రమైన శావల్యాపురానికి చెందిన జక్కా సుబ్బారావు ఫిర్యాదు చేశారు. దీనిపై తహశీల్దార్‌ను సంప్రదించినా స్పందన లేదని, రాష్ట్ర పౌర సరఫరా శాఖ మంత్రికి కూడా స్పీడ్ పోస్ట్ ద్వారా ఫిర్యాదు చేశానని చెప్పారు.

వానొస్తే అంత్యక్రియలకు అవస్థలు

దాచేపల్లి మండలం బట్రుపాలెం శివారు సుగాలి కాలనీ వాసులకు చెందిన శ్మశాన వాటికలో వర్షం పడితే అంత్యక్రియల నిర్వహణకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం కార్యదర్శి బి.కసనా నాయక్ ఫిర్యాదు చేశారు. శ్మశాన వాటికలో సత్వరమే బోరు, మోటారు, విద్యుత్ సౌకర్యం కల్పించాలని కోరారు.

సైనికుల త్యాగాలతోనే మనందరికీ ప్రశాంతత

ప్రజాశక్తి - వినుకొండ

వినుకొండలో సైనికుల సైకిల్ ర్యాలీని ప్రారంభించిన ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు

దేశ సరిహద్దుల్లో సైనికుల త్యాగాల ఫలితంగానే ఇక్కడ ప్రజలంతా నిశ్చింతగా ఉండగలుగుతున్నారని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. టెరిటోరియల్ ఆర్మీ సేవలకు 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా 30 మంది జవాన్లతో జులై 30న జమ్ముకశ్మీర్ సియాచిన్‌లోని గ్లేసియర్ బేస్ క్యాంపు నుంచి మొదలై అండమాన్ నికోబార్ దీవుల్లోని ఇందిరా పాయింట్ వరకు 5,500 కిలో మీటర్ల పాటు నిర్వహిస్తున్న సైకిల్ యాత్ర ఆదివారం వినుకొండ పట్టణంలో జరిగింది. స్థానిక కారంపూడి రోడ్డులోని ఎన్ఎస్‌పి కాల్వ వద్ద జవాన్ల సైకిల్ యాత్రను ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, లీలావతి దంపతులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు ప్రారంభించారు. బస్టాండ్, స్తూపం సెంటర్ మీదుగా లయోల పాఠశాల వరకు ర్యాలీ సాగింది. జవాన్లతో పాటు సైకిల్ తొక్కి జీవీ ఆంజనేయులు ఉత్సాహపరిచారు. విద్యార్థులు, యువత, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు. లయోల పాఠశాలలో విద్యార్థులు, యువతతో జవానులు ముఖాముఖి నిర్వహించారు. యాత్ర మార్గమధ్యలో సుమారు 40 వేలమందికిపైగా మాజీ సైనికోద్యోగులు, వీర సైనికుల భార్యలతోపాటు విద్యార్థులు, యువతతో సమావేశం అవుతామన్నారు. బృందానికి నేతృత్వం వహిస్తున్న మేజర్ రావత్ మాట్లాడుతూ లద్దాక్ మంచుకొండలు, ఎడారి ప్రాంతాలు సహా ఎన్నో దాటుకుంటూ ఈ సాహసభరితమైన యాత్ర సాగిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఎంఇఒ జఫ్రూలాఖా, జనసేన్ నియోజకవర్గ సమన్వయకర్త కె.నాగశ్రీను రాయల్, మాజీ జవాను బి.వెంకటరావు, బిజెపి నాయకులు ఎం.రమేష్, గీతాంజలి విద్యాసంస్థల డైరెక్టర్ ఎండ్లూరి లక్ష్మణ్ కిషోర్, టిడిపి పట్టణ అధ్యక్షులు పి.అయూబ్ ఖాన్, ఎల్.వెంకటరావు, పి.నాగేశ్వరరావు, బి.లింగమూర్తి, ఆర్.వీరాంజనేయరెడ్డి, జానీబాష, వీరా మస్తాన్‌రావు, కోటేశ్వరరావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ధూళిపాళ్ల విద్యార్థులు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

రాష్ట్ర స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ధూళిపాళ్ల విద్యార్థులు ఎంపికయ్యారు. ఉమ్మడి గుంటూరు జిల్లా సబ్ జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ ఎంపికలు గుంటూరు ఎన్జీవో హోమ్‌లో ఆదివారం జరిగాయి. సత్తెనపల్లి మండలం ధూళిపాళ్ల జెడ్‌పి పాఠశాల విద్యార్థులు టి.సురేంద్ర, షేక్ బాలసైదా ప్రతిభ చూపి జిల్లా జట్టుకు ఎంపికయ్యారు. వీరు తూర్పు గోదావరి జిల్లా అన్నవరంలో ఈ నెల 14,15,16 తేదీల్లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో ఉమ్మడి గుంటూరు జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారని పిఇటి జి.తులసీరామ్ నాయక్ తెలిపారు. క్రీడాకారులను ఇన్‌ఛార్జి హెచ్‌ఎం ఎం.కూమారశాస్త్రి, తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ సుబ్బారావు ఉపాధ్యాయులు అభినందించారు.

ధర్నా వద్ద మాట్లాడుతున్న బాధితుడు వెంకటేశ్వర్లు

దాడి చేసిన వారి అరెస్టు కోసం ధర్నా

ప్రజాశక్తి- మాచర్ల

పాత కక్షల నేపథ్యంలో స్థానిక నెహ్రూనగర్‌కు చెందిన ఉప్పుతోళ్ల వెంకటేశ్వర్లుపై అదే ప్రాంతానికి చెందిన కొందరు దాడి చేయటంతో వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులు బస్టాండ్ సెంటర్లో సోమవారం ధర్నా చేశారు. చంపుతామని బెదిరించారని, దాడికి పాల్పడ్డ వారిని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ధర్నా వద్దకు వచ్చిన టిడిపి పట్టణ అధ్యక్షులు కె.దుర్గారావు.. బాధితులు, పోలీసులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తానని హామీ ఇవ్వటంతో బాధితులు ధర్నా విరమించారు.

కిడ్స్ పాఠశాల ఉపాధ్యాయులకు అవార్డులు

ప్రజాశక్తి - విజయపురిసౌత్

అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గుంటూరు గోరంట్లలోని కెనడీ నెక్స్ట్‌జెన్ పాఠశాలలో పాన్ ఇండియా ఐకానిక్ టీచర్ అవార్డు ప్రదానోత్సవం నిర్వహించగా మాచర్ల పట్టణం కిడ్స్ పాఠశాల హెచ్‌ఎం జెవిఎన్ రామకృష్ణ శాస్త్రి, ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులు ఎస్.పవన్ కుమార్, సోషల్ టీచర్ సిహెచ్ ఆనంద్ ఆవార్డులు అందుకున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు అనిల్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అవార్డులను ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు ప్రదానం చేసి సత్కరించారు. వీరికి పలువురు అభినందనలు తెలిపారు.

మూడు మండలాల్లో భారీగా దెబ్బతిన్న పంటలు

నష్టం అంచనా వేస్తున్నాం : సబ్ కలెక్టర్ అంజనా సింహ

ప్రజాశక్తి-తెనాలి

భారీ వర్షాలు, వరద ప్రభావానికి డివిజన్‌లో మూడు మండలాల్లో పంటలు భారీగా దెబ్బతిన్నాయని, పంట నష్టాన్ని అంచనా వేస్తున్నామని సబ్ కలెక్టర్ అంజనా సింహ చెప్పారు. గత నెల 31న సబ్ కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన ఆమె సోమవారం మీడియాతో మాట్లాడారు. ఐఎఎస్ శిక్షణ పొందిన 2022 బ్యాచ్‌కు చెందిన ఆమె విధుల్లో చేరింది మొదలు వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తున్నట్లు చెప్పారు. కొల్లిపర, మంగళగిరి, తాడేపల్లి ప్రాంతాల్లో భారీ నష్టం వాటిల్లిందన్నారు. వాణిజ్య పంటలు అరటి, పసుపు, నిమ్మ రైతులు భారీగా నష్టపోయారన్నారు. వాటితో పాటు వరి కూడా తీవ్రంగా దెబ్బతిందన్నారు. జిల్లా కలెక్టర్ ఎం.నాగలక్ష్మి ఆదేశాల మేరకు పంట నష్టాన్ని అంచనా వేస్తున్నట్లు చెప్పారు. పూర్తిగా వరద ప్రభావం తగ్గితే తప్ప నష్టాన్ని ఖచ్చితమైన అంచనా వేయలేమన్నారు. పంటలతో పాటు పశువులు, పశువుల కొట్టాలు కూడా దెబ్బతిన్నాయని వాటిని కూడా పరిశీలిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు పరిహారం చెల్లింపు ఉంటుందన్నారు. అలాగే డివిజన్‌లో తెనాలి, దుగ్గిరాల, మంగళగిరి, తాడేపల్లి, పొన్నూరు, కాకుమాను మండలాల్లో పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి బాధితులను అన్ని విధాలా ఆదుకున్నట్లు చెప్పారు.

ప్రమాదకరంగా ఉన్న వంతెన

ప్రమాదకరంగా హాఫ్‌పేట వంతెన - పెరిగిన వరద ఉధృతి

ప్రజాశక్తి-తెనాలి : పురాతన వంతెన ప్రమాదకర స్థితిలో ఉంది. పునాది గోడలు, సైడ్ వాల్స్ పూర్తిగా శిథిలావస్థకు చేరి ఎప్పుడు కూలుతుందోనన్న ఆందోళనలో గ్రామస్తులు న్నారు. నందివెలుగు నుంచి గుంటూరు వెళ్లే మార్గం హాప్‌పేటలో సాగునీటి కాలువపై ఉన్న వంతెన పరిస్థితి ప్రమాదకరంగా ఉంది. వంతెనపై కూడా రోడ్డు గుంతలు పడి నీరు నిలుస్తోంది. వాహనాల రాకపోకలతో వంతెన అదురుతోంది. ఇదిలా ఉంటే వంతెన దిగువ వరద ఉధృతి పెరిగింది. వరద ఉదృతికి కొట్టుకుపోతుందేమన్న చూపలకు కలుగుతోంది. దాదాపు ఏడాది క్రితమే వంతెన ప్రమాదకర స్థితిలో ఉందని, వాహనాల రాకపోకలు నిషేదం అంటూ ఆర్అండ్‌బి అధికారులు బోర్డు కూడా ఏర్పాటు చేశారని, ఇప్పుడు పరిస్థితి ఏమిటన్నది ఆయోమయంగా ఉందని గ్రామస్తులు అంటున్నారు. ఈ మార్గంలో ఆర్టీసి బస్సులు, విద్యాసంస్థల వాహనాలు, ఇసుక, ఇటుక లారీలు, టిప్పర్ల రాకపోకలు అధికం. ఈ నేపధ్యంలో వంతెన ప్రమాదాన్ని శంకిస్తోందని గ్రామస్తులంటున్నారు. అధికారులు తక్షణమే ఈ వంతెనపై దృష్టి సారించి తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

హాఫ్‌పేటలో పంటలను ముంచేసిన వరద నీరు

వరదలోనే పంట పొలాలు

ఆవేదన వ్యక్తం చేస్తున్న రైతులు - ప్రభుత్వ సాయంపైనే గంపెడాశలు

ప్రజాశక్తి-తెనాలి

వరద ముంపు పంట పొలాలను వీడలేదు. ఎటు చూసినా సముద్రాన్ని తలపించేలా ఉన్న నీటితో కనుచూపు మేరలో పంటల జాడలేదు. ముంపుకు గురైన పంటలను చూస్తూ దిక్కుతోచని స్థితిలో రైతులు విలవిల్లాడుతున్నారు. కౌలు రైతుల పరిస్థితి అయిలే వర్ణనాతీతం. ముందస్తు కౌలు చెల్లించి, పెట్టుబడులు పెట్టి నిండా మునిగిపోయామని రూరల్ గ్రామం హాఫ్‌పేట, కొలకలూరులో రైతుల ఆవేదన ఇలా ఉంది. ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలకు, ఎగువ ప్రాంతాల నుంచి వచ్చిన వరద నీటితో వరి పంట నీట మునిగింది. ముఖ్యంగా హాప్‌పేట, కొలకలూరు ప్రాంతంలో సకాలంలో కాలువలు రాకున్నా, మోటార్ల సాయంతోనైనా రైతులు పంటలు పండిస్తారు. అయితే ఈ ఏడాది ఖరీఫ్‌లో పరిస్థితి ఒక్కసారిగా తల్లకిందులైంది. 30 నుంచి 45 రోజుల దశలో ఉన్న వరి ఎండిపోతుంది, సాగునీరు కావాలంటూ రైతులు ఇటీవలి కాలంలోనే రోడ్డెక్కిన సంగతి తెలిసిందే. వెంటనే స్పందించిన అధికారులు హైలెవల్ ఛానల్ నుంచి సాగునీటిని అందించారు. అలాగే కొలకలూరు కొమ్మమూరు కెనాల్ నుంచి ఇంజన్ల ద్వారా బ్రాంచ్ కెనాల్స్‌కు నీటిని పంపింగ్ కూడా చేశారు. అంతా బాగుందనుకున్న తరుణంలో ఒక్కసారిగా వచ్చిన భారీ వర్షాలు, వరదలకు పంట నీట మునిగింది. గతంలో ఇలాంటి వరద ఎప్పుడూ చూడలేదని రైతులు అంటున్నారు. పంటలు బతికే ప్రసక్తే లేదని, ఏం చేయాలో పాలుపోవటం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నిస్సహాయ స్థితిలో ఉన్నాం

ఎన్.విజయబాబు, కౌలురైతు, హాఫ్‌పేట, తెనాలి

ఐదెకరాలు కౌలుకు సాగు చేస్తున్నా. ఎకరానికి రూ.30వేలు ముందస్తుగానే కౌలు చెల్లించాం. ఇప్పటికి ఎకరానికి రూ.15వేల చొప్పున పెట్టుబడి పెట్టాం. మొత్తం నీటిపాలైంది. ఏం చేయాలో దిక్కుతోచని స్థితిలో ఉన్నాం. ప్రభుత్వంపైనే ఆశ. ఎలా స్పందిస్తుందో వేచి చూడాలి.

ప్రభుత్వమే ఆదుకోవాలి

గంపల భూషయ్య, కౌలురైతు, కొలకలూరు

నేను మూడు ఎకరాలు కౌలుకు సాగు చేస్తున్నా. కౌలు, పెట్టుబడులు కలిపితే ఇప్పటికే ఎకరానికి రూ. 40వేలు దాటింది. సాగునీటి కోసం ప్రతి ఏటా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనటం మాకు అలవాటే. ఏదో తిప్పలు పడి వ్యవసాయాన్ని వదులుకోలేక సాగు చేస్తున్నాం. ఇలాంటి విపత్తు ఎదురౌతుందని ఊహించలేదు. ఇక రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలి.

ప్రకాష్‌నగర్‌లో గంజాయి బ్యాచ్ హల్‌చల్

ప్రజాశక్తి-తాడేపల్లి : పట్టణంలోని ప్రకాష్‌నగర్‌లో సోమవారం గంజాయి బ్యాచ్ హల్‌చల్ చేసింది. గంజాయి సేవించిన ముగ్గురు యువకులు వారిలో వారే కొట్టుకున్నారు. ముగ్గురు యువకుల మధ్య వచ్చిన ఈ తగాదా స్థానికులను భయభ్రాంతులకు గురి చేసింది. బ్లేడ్లు, బీర్ బాటిళ్లతో ఒకరిపై ఒకరు దాడులు చేసుకున్నారు. స్థానికులు తాడేపల్లి పోలీసులకు సమాచారం అందించారు. అప్పటికే గాయాలతో ఉన్న యువకులను అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. స్టేషన్‌లో కూడా పోలీసులకు ఎదురు తిరిగి గంజాయి బ్యాచ్ వీరంగం సృష్టించింది. ఆరుగురు పోలీసులు కూడా గంజాయి బ్యాచ్‌కు సమాధానం చెప్పలేకపోయారు. ఈ సందర్భంగా సిఐ కల్యాణరాజు మాట్లాడుతూ గంజాయి, మాదకద్రవ్యాలు అక్రమ రవాణా చేస్తున్నా, నిల్వ ఉంచినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

వర్సిటీలో బుద్ధిజం విద్యార్థికి నివాళి

ప్రజాశక్తి - ఎఎన్‌యు : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని బుద్ధిజం స్టడీస్ విభాగంలో ఎమ్‌ఏ మొదటి సెమిస్టర్ అభ్యసిస్తున్న మయన్మార్ దేశానికి చెందిన విద్యార్థి కొండన్న మృతికి యూనివర్సిటీ సంతాపం తెలిపింది. సోమవారం విభాగంలో ఏర్పాటు చేసిన సంతాప సభకు విభాగాధిపతి ప్రొఫెసర్ ఎల్.ఉదయ కుమార్ అధ్యక్షత వహించారు . ఈ సభలో పాల్గొన్న వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. గంగాధరరావు, ఇన్చార్జి రెక్టర్ ప్రొఫెసర్ కె .రత్న షీలా మణి, ఇన్చార్జి రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి. సింహాచలం, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ చల్లపల్లి స్వరూప రాణి, విదేశీ విద్యార్థులు విభాగం ఇన్చార్జి డైరెక్టర్ ప్రొఫెసర్ పి. పద్మావతి, దూరవిద్య కేంద్రం ఇన్చార్జి డైరెక్టర్ ప్రొఫెసర్ వంకాయలపాటి వెంకటేశ్వర్లు తదితరులు కొండన్న చిత్రపటానికి నివాళులర్పించారు. కొండన్న మృతి బాధాకరమని ఆయన కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసి సంతాపం ప్రకటించారు.

వర్సిటీ పరిధిలో జరగలేదు : యూనివర్సిటీ విద్యార్థి పాముకాటుకు గురైన సంఘటన ఆచార్య నాగార్జున యూనివర్సిటీ పరిధిలో జరుగలేదని వర్సిటీ రిజిస్ట్రార్ సోమవారం తెలిపారు. దుగ్గిరాల పోలీస్ స్టేషన్ పరిధిలోని చిలువూరు పొలిమేరలో కొండయ్యకు పాముకాటు సంఘటన జరిగిందని తెలియజేశారు. ఈసంఘనటపై దుగ్గిరాల పోలీస్ స్టేషన్లో నమోదైన క్రైం నెంబరు 176/2024 యు/ఎస్ 194 బిఎన్ఎస్ఎస్ (డెత్ డ్యూ టు స్నేక్ బైట్) ఆధారంగా మంగళగిరి రూరల్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్ స్పెక్టర్ పర్యవేక్షణలో విచారణ జరుగుతుందని తెలిపారు.

ముంపు గ్రామ పంచాయతీలకు చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి - తెనాలి

వరద ప్రభావంతో ముంపు గురైన గ్రామ పంచాయతీల సర్పంచు లకు లక్ష చొప్పున చెక్కులు పంపిణీ చేశారు. స్థానిక బోస్‌రోడ్డులోని నూకల రామ కోటేశ్వరావు కళ్యాణ మండ పంలో రాష్ట్ర పౌరసరఫ రాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన జరిగిన పంపిణీలో బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్, వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ వరద బాధితుల సహాయార్థం జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పందించి రూ 4 కోట్లు విరాళాన్ని ప్రకటించారన్నారు. దాని నుంచి 400 గ్రామ పంచాయతీలకు లక్ష చొప్పున చెక్కుల పంపిణీ చేపట్టామని, బాపట్ల గుంటూరు జిల్లాలకు చెందిన 25 ముంపు గ్రామాలకు తెనాలి వేదికగా చెక్కులు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు.

ప్రజాశక్తి - మంగళగిరి : మంగళగిరి, పొన్నూరు, తాడికొండ నియోజకవర్గం పరిధిలో 21 గ్రామపం చాయతీ లకు ఒక్కొక్క పంచాయతీకి లక్ష రూపాయలు చొప్పున జనసేన పార్టీ ఆధ్వర్యంలో సోమవారం మంగళగిరి బైపాస్ రోడ్ల గల సిఎన్ఆర్ ఫంక్షన్ హాల్లో జరిగిన కార్యక్రమంలో చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ నాయకులు బి విజయ శేఖర్ అధ్యక్షత వహించారు. పొన్నూరు ఎమ్మెల్యే దూళిపాళ్ల నరేంద్ర కుమార్, తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ మానవతా దక్పథంతో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గ్రామీణ ప్రజలను ఆదుకోవ డానికి తన సొంత డబ్బులను నాలుగు కోట్ల రూపాయలను పంచాయతలకు కేటాయించడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి సుష్మ శ్రీదేవి, సబ్ కలెక్టర్ పార్థసారథి, జనసేన, టిడిపి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సత్య ఎలక్ట్రానిక్స్ షోరూమ్ ప్రారంభం

ప్రజాశక్తి-తాడేపల్లి

తాడేపల్లి బైపాస్‌రోడ్డులోని మణిపాల్ ఆసుపత్రి ఎదురుగా గుంటూరు వైపు వెళ్లే సర్వీసు రోడ్డులో సత్య ఎలక్ట్రానిక్స్ షోరూమ్‌ను ఆర్ఆర్ హైట్స్ యజమాని టి.పద్మరాజు, టి.డూండీ సోమవారం ప్రారంభించారు. ఎలక్ట్రానిక్స్ వస్తువులు సరఫరా చేయడంలో అగ్రగామిగా పేరుగాంచిన సత్య తాడేపల్లిలో ప్రారంభించిన షోరూమ్‌తో కలిపి రాష్ట్రంలో 31 షోరూమ్‌లు ప్రారంభించినట్లు అయ్యిందని యాజమాన్యం తెలిపింది. ప్రారంభం సందర్భంగా తగ్గింపు ధరలతో ఎలక్ట్రానిక్స్ వస్తువులు అందజేస్తున్నట్లు ప్రకటించారు. ప్రతి కొనుగోలుపై ఆకర్షణీయమైన బహుమతులు కూడా ఉంటాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో సత్య ఏజెన్సీస్ ఎమ్‌డి జాన్సన్, రాష్ట్ర ప్రధాన బాధ్యులు సెంథిల్, పిఆర్ హైట్స్ కమర్షియల్ కాంప్లెక్స్ డెవలపర్స్ ప్రతినిధులు కొండా ప్రతాపరెడ్డి, తెన్నేటి మహేష్‌రెడ్డి, ప్రముఖ బ్రాండ్ల కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఇళ్ల పక్కనే వరద నీరు - ఆందోళనలో ప్రజలు

ప్రజాశక్తి-తాడేపల్లి

కృష్ణానది వరద తగ్గుముఖం పట్టింది. మహానాడు ప్రాంతంలో వరదకు గురైన బాధితులు ఇప్పుడిప్పుడే తేరుకుంటున్నారు. సీతానగరం రైలు బ్రిడ్జి సమీపంలోని పేదల ఇళ్ల పక్కన పెద్దఎత్తున వరద నీటితో పాటు మురుగు నీరు చేరింది. ఇళ్ల పక్కన చెరువులను తలపించే విధంగా నేటికీ నీరు నిలబడి ఉంది. దీంతో అంటురోగాలు ప్రబలుతాయోనని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నీటిలో నుంచి పాములు, తేళ్లు వంటి విష కీటకాలు వస్తున్నాయని ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా మహానాడులో వన్‌పి రోడ్డులో ఈ పరిస్థితి నెలకొంది. వరద తగ్గినా ఇంటి పక్కన నీరు పోలేదని స్థానికులు వాపోతున్నారు. దీని వల్ల ఇంటి గోడలు నాని పడిపోయే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎంటిఎంసి అధికారులు ఇంజన్ల ద్వారా వరద నీరు బయటకు పోయే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

చిల్లీస్ మెన్షన్ అపార్ట్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణపతి నిమజ్జనం

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక నల్లపాడు రోడ్డులోని సీతానగర్‌లో చిల్లీస్ మ్యాన్షన్ అపార్ట్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం గణపతి నిమజ్జనం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. వినాయకుడి బొమ్మను డాక్టర్ కొత్త శ్రీనివాస్‌రెడ్డి సమకూర్చారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో లడ్డు వేలంపాట జరిగింది. అనంతరం నిమర్జనం చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు కె.శ్రీనివాస్‌రెడ్డి, ఆవుల కేశవరెడ్డి, దండిగా చినవెంకటరెడ్డి, కె.చంద్రశేఖరరావు, వెన్న నారపరెడ్డి పాల్గొన్నారు.

గ్రీవెన్స్ ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

గ్రీవెన్స్‌కు వచ్చిన ఫిర్యాదుల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యమివ్వాలని పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు అన్నారు. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్‌లో ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు.

40 మంది వద్ద అప్పుచేసి పరారీ

40 మంది రైతుల వద్ద రూ.2 కోట్ల అప్పులు చేసి పరారైన నకరికల్లు మండలం నర్సింగపాడుకు చెందిన బొడ్డు తిరుపతిరెడ్డిపై చర్యలు తీసుకొని న్యాయం చేయాలని అదే గ్రామానికి చెందిన పలువురు రైతులు ఫిర్యాదు చేశారు. తిరుపతిరెడ్డికి చెందిన 20 ఎకరాల పొలంలో 10 ఎకరాలు విక్రయించి అసలకు కూడా 85 శాతం చెల్లించేలా ఒప్పందం చేసుకొని 10 ఎకరాలు విక్రయ నెపంతో అగ్రిమెంట్ చేసి కొనుగోలుదారుని వద్ద 25 శాతం డబ్బులు తీసుకొని వారిని కూడా మోసం చేశారని చెప్పారు. ఫిర్యాదు చేసిన వారిలో మేడం గోపాలరెడ్డి, లక్ష్మారెడ్డి, రొండా మస్తాన్‌రెడ్డి, రొండా అబ్బులరెడ్డి, బి.శివారెడ్డి, రొండా సుబ్బులు ఉన్నారు.

ఇదిలా ఉండగా బొడ్డు తిరుపతిరెడ్డి వద్ద పొలం కొనుగోలు చేసేందుకు ఒప్పందం కుదుర్చుకుని రూ.38 లక్షలు చెల్లించిన నరసరావుపేట పట్టణానికి చెందిన క్రాప్రా రాధా ఫిర్యాదు చేశారు. రెండేళ్లుగా పొలం రిజిస్ట్రేషన్ చేయకుండా, డబ్బులు తిరిగి ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.

అద్దెకు ఉంటూ ఆక్రమణ

55 ఏళ్ల క్రితం తమ పెద్దలకు ప్రభుత్వం మంజూరు చేసిన 10 సెంట్ల స్థలంలో డాబా, రేకుల ఇల్లు నిర్మించుకున్నామని, బతుకుదెరువు కోసం వలస వెళ్లగా తల్లి తేరేజమ్మ, సోదరుడు జాన్ నివసిస్తూ అనారోగ్యంతో మృతి చెందారని, అప్పటికే రేకుల ఇంట్లో అద్దెకు ఉంటున్న కుంచాల భాగ్యలక్ష్మి అలియాస్ రాజ్యలక్ష్మి నకిలీ పత్రాలను సృష్టించి ఆక్రమించారని దాచేపల్లి మండలం నడికుడికి చెందిన కొమ్మురబత్తిన ప్రసాద్ ఫిర్యాదు చేశారు. దీనిపై తాము కోర్టును ఆశ్రయించగా రాజ్యలక్ష్మి నకిలీ పత్రాలు సృష్టించినట్లు కోర్టు తీర్పునిచ్చిందని, అయినా ఆమె ఇంటిని ఖాళీ చేయడం లేదని చెప్పారు.

ఉద్యోగం పేరిట వైసిపి నాయకుని మోసం

ఐటిఐ పూర్తి చేసిన తన కుమారునికి ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తానని రెండేళ్ల క్రితం వైసిపి నాయకులు సైదా నాయక్ విడతల వారీగా రూ.17 లక్షలు తీసుకొని మోసం చేశారని దాచేపల్లి మండలం బట్రుపాలేనికి చెందిన రైతు జయరాం నాయక్ ఫిర్యాదు చేశారు. సైదా నాయక్ ప్రస్తుతం విజయవాడ మకాం మార్చాడని, దీనిపై విచారణ జరిపి న్యాయం చేయాలని కోరారు.

పొలాన్ని కాజేయడానికి దౌర్జన్యం

మండల కేంద్రమైన రొంపిచర్లలో తన కుటుంబ సభ్యులకు చెందిన పొలం పక్కనే ఉన్న సమీప బంధువులకు చెందిన ఎకరా పొలాన్ని 15 ఏళ్ల క్రితం కొనుగోలు చేశామని, ఆ పొలాన్ని కాజేయడానికి సమీప బంధువులు చపారపు వీరారెడ్డి, బ్రహ్మారెడ్డి 3 నెలల నుండి దౌర్జన్యం చేస్తున్నారని సైకం లక్ష్మి ఫిర్యాదు చేశారు. దీనిపై రొంపిచర్ల పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని వాపోయారు.

నా భార్య మృతికి వారే కారణం

ఈ ఏడాది మార్చిలో ట్యాంకర్ ద్వారా వస్తున్న నీరు పట్టుకునేందుకు వెళ్లిన తన భార్య సామిని భాయిని కేవలం టిడిపి సానుభూతిపరులమని ట్యాంకర్ వద్ద నీరు పట్టుకొనియకుండా చేయాలనే క్రమంలో ట్రాక్టర్ ఉద్దేశపూర్వకంగా కదిలించి ఆమె మృతికి కారణమైన వైసిపికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ వడితే మణికంఠ నాయక్‌పై చర్యలు తీసుకోవాలని బాణావత్ సక్రియా నాయక్ ఫిర్యాదు చేశారు. దీనిపై రెంటచింతల పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేసినా పోలీసులు అప్పటి ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ప్రోదల్బంతో కేసును నీరు గార్చారని, దీనిపై జరిపి న్యాయం చేయాలని కోరారు. వైకల్యం నేపథ్యంలో తన భార్య సామిని భాయి కుటుంబ భారాన్ని తన నెత్తిన వేసుకొని పోషించిందని, ఆమె మృతితో కుటుంబ పోషణ భారంగా మారిందని ఆవేదన వ్యక్తంచేశారు.

ఫిర్యాదులు స్వీకరిస్తున్న పల్నాడు ఎస్పీ శ్రీనివాసరావు

పొలాల్లో నీరు ఉండనివ్వొద్దు

ప్రజాశక్తి - పెదకూరపాడు

పత్తి సాగులో సమగ్ర సస్యరక్షణ చర్యలపై పెదకూరపాడు రైతులకు ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త ఎం.వెంకట రాములు, లామ్ ఫార్మ్ శాస్త్రవేత్త పి.అమరజ్యోతి సోమవారం అవగాహన కల్పించారు. పొలాలను పరిశీలించిన వారు మాట్లాడుతూ పొలాల్లో నీరు నిల్వ లేకుండా చూడాలన్నారు. ఒక లీటర్ నీటికి 13. 0. 45 ను 10 గ్రాములు లేదా 19. 19. 19 కూడా 10 గ్రాములు లేదా యూరియా 20 గ్రాములు చొప్పున పిచికారి చేయాలని చెప్పారు. బూస్టర్ డోస్‌గా ఎకరానికి 30 కిలోల యూరియా, 10 కిలోల పొటాష్ చల్లుకోవాలన్నారు. వేరు కుళ్లుడు వ్యాప్తి చెందకుండా కాపర్ ఆక్సి క్లోరైడ్ 3 గ్రాములు ఒక లీటర్ నీటిని కలిపి కలిపి మొక్క వేరు మొదళ్లలో పోయాలని, మిగిలిన మొక్కలకు కూడ ఈ నీటిని పోయాలని సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శాంతి, హసన్ బాజీ, రైతులు పాల్గొన్నారు.

మున్సిపల్ ఛైర్మన్‌ను సత్కరిస్తున్న విగ్రహ నిర్మాణ కమిటీ సభ్యులు

ఒడ్డె ఓబన్న విగ్రహ ఏర్పాటుకు సహకరించాలి

ప్రజాశక్తి- మాచర్ల

స్వాతంత్ర్య పోరాటంలో ఒడ్డె ఓబన్న పోరాటం వీరోచితమని ఒడ్డె ఓబన్న విగ్రహ నిర్మాణ కమిటీ అధ్యక్షులు కొమెరా అనంతరాములు అన్నారు. మాచర్ల మున్సిపల్ ఛైర్మన్ పోలూరి నరసింహారావును ఓబన్న విగ్రహ నిర్మాణ కమిటి సభ్యులు సోమవారం కలసి విగ్రహ ఏర్పాటుకు సహకరించాలని కోరారు. అనంతరాములు మాట్లాడుతూ ఒడ్డె ఓబన్న పోషించిన వీరోచిత పాత్రను, చరిత్రలో తక్కువ చేయడం దురదృష్టకరం. భయం ఎరుగని వడ్డెర్లు, బోయలు, చెంచులతో కూడిన సంచార తెగల సైన్యాన్ని సమర్ధవంతంగా నడిపించి, దట్టమైన నల్లమల అడవుల్లో సైతం బ్రిటీష్ కుంఫనీ సైన్యాన్ని ఊచకోత కోసి ఉరుకులు పెట్టించడంలో ముఖ్య పాత్ర పోషించిన వీరుడు ఒడ్డె ఓబన్న అని చెప్పారు. మున్సిపల్ ఛైర్మన్ మాట్లాడుతూ విగ్రహ ఏర్పాటుకు తనవంతు సహకారం అందిస్తానని చెప్పారు. ఛైర్మన్ కలసిన వారిలో కమిటీ ప్రధాన కార్యదర్శి చల్లా పిచ్చయ్య, కోశాధికారి బత్తుల మల్లికార్జునరావు, కొమెర శ్రీను, ఓర్సు క్రాంతికుమార్, గుంజా కృష్ణ, ఉప్పుతోళ్ళ లక్ష్మీనారాయణ, కొమెర దుర్గారావు తదితరులున్నారు.

జగన్ వికృత రాజకీయంతో రాష్ట్రం నరకాన్ని చవిచూసింది : ఎమ్మెల్యే

ప్రజాశక్తి- మాచర్ల రూరల్

జగన్ వికృత రాజకీయానికి తెలుగుజాతి ఎంతో నరకాన్ని చవిచూసిందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి విమర్శించారు. చంద్రబాబును అరెస్టు చేసి ఏడాది అయిన సందర్భంగా ఎమ్మెల్యే సోమవారం ఒక ప్రకటన జారీ చేశారు. చంద్రబాబు అరెస్టుతో వైసిపిని ఓడించడానికి రాష్ట్ర ప్రజలు నిర్ణయించుకున్నారని పేర్కొన్నారు. ప్రజలకు నిస్వార్థపూరితంగా సేవ చేయడమే ధ్యేయంగా చంద్రబాబు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. గతంలో రాష్ట్రం నుండి వెనుదిరిగిన పరిశ్రమలను తెప్పించి, యువతకు ఉపాధి కల్పించడం ఇప్పుడున్న ధ్యేయయని తెలిపారు.

హరికథలు చెప్పొద్దు.. యాక్షన్ ప్లాన్ రెడీ చేయండి

పారిశుధ్య పనులు పరిశీలిస్తున్న డిప్యూటీ కమిషనర్

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

మురుగునీరు పారుదలపై యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని పంచాయతీ అధికారులను పంచాయతీ రాజ్ డిప్యూటీ కమిషనర్ కె.ఆనంద్ ఆదేశించారు. మండలంలోని రెంటపాళ్లలో ఆయన సోమవారం పర్యటించి పారిశుధ్య పనులను పరిశీలించారు. గ్రామంలో మొత్తం ఎన్ని కిలోమీటర్ల మేర డ్రెయినేజీ కాల్వలున్నాయి? వీటిలో పక్కా డ్రెయిన్లు ఎన్ని, కచ్చా డ్రెయిన్లు ఎన్ని, రక్షిత నీరు సరఫరా తదితర వివరాలపై స్థానిక అధికారులతో మాట్లాడారు. యాంటీ లార్వా మందు ఎబ్బెట్ ద్రావణాన్ని పిచికారి చేయాలని చెప్పారు. పంచాయతీలను ఎందుకు తనిఖీ చేయలేదని ఇఒపిఆర్‌డి దయాసాగర్‌ను ప్రశ్నించారు. హరికథలు చెప్పొద్దు.. మూణ్ణెల్లకు ఒకసారి తప్పనిసరిగా తనిఖీ చేయాలని స్పష్టం చేశారు. పరిశీలనలో పల్నాడు జిల్లా పంచాయతీ అధికారి ఎంవి భాస్కర్‌రెడ్డి, ఎంపిడిఒ జీవీ సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి దానియేలు పాల్గొన్నారు.

వరద బాధితులకు ఫణిదం గ్రామం సాయం

ఎమ్మెల్యేకు చెక్కును అందిస్తున్న గ్రామస్తులు

ప్రజాశక్తి సత్తెనపల్లి రూరల్

గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలని వైద్యులకు ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ సూచించారు. ఫణిదం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మాగులూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గర్భిణులకు సోమవారం పౌష్టికాహారం పంపిణీ చేయగా ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో పలు విభాగాలను పరిశీలించారు. మాతా శిశు రక్షణకు మాగులూరి ఫౌండేషన్ అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. వరబాధితుల సహాయార్థం ఫణిదం గ్రామస్తులు సిఎం సహనిధికి రూ.60 వేల చెక్కును, వ్యవసాయ సహకార సంఘం ద్వారా రూ.20 వేల ఎమ్మెల్యేకు అందచేశారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు ఎ.అమరేశ్వరరావు, నాయకులు ఎన్.వెంకటేశ్వర్లు, డి.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పెదకూరపాడు

తాళ్లూరు, పెదకూరపాడు ప్రభుత్వ ఆస్పత్రుల్లోని గర్భిణులు, బాలింతలకు తెలుగు మహిళ మహిళ నియోజకవర్గ ఉపాధ్యక్షులు కొండ్రు పద్మలత ఆధ్వర్యంలో మాగులూరి ఫౌండేషన్ ద్వారా సోమవారం పౌష్టికాహారం పంపిణీ చేశారు. డాక్టర్లు విద్య, ఆదిత్య, ఫౌండేషన్ ప్రతినిధులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా ఖజానా కార్యాలయంలో అవినీతి

తీరు మారకుంటే నిరసన చేపడతాం : యుటిఎఫ్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లా ఖజానా కార్యాలయంలో పెన్షనర్లను, ఉద్యోగులను లంచం కోసం వేధిస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. లంచం లేనిదే ఆయా దస్త్రాలు ముందుకు కదిలే పరిస్థితి కనిపించడం లేదని, సిబ్బంది తీరుతో పలువురు పెన్షనర్లు, ఉద్యోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనే ఆరోపణలు ఇప్పటికే ఉన్నాయి. దీనిపై గతంలో యుటిఎఫ్ బాధ్యులు హెచ్చరించినా పరిస్థితిలో మార్పు కనిపించడం లేదు. ట్రెజరీ కార్యాలయంలో పని చేసే సిబ్బంది తీరులో మార్పు రాకపోతే ట్రెజరీ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపడతామని, అవినీతికి పాల్పడుతున్న అధికారులపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని యుటిఎఫ్ పల్నాడు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి.ప్రేమ్‌కుమార్, జి.విజయసారథి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

రాజారావు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

ప్రజా కళలను రూపొందించిన గరికపాటి రాజారావు

ప్రజానాట్య మండలి ఆధ్వర్యంలో నివాళులు, వర్ధంతి సభ

ప్రజాశక్తి-సత్తెనపల్లి

ప్రజా కళలను రూపొందించిన గరికపాటి రాజారావు ధన్యజీవి అని ప్రజానాట్యం మండలి పల్నాడు జిల్లా అధ్యక్షులు డి.నాగేశ్వరరావు అన్నారు. సోమవారం స్థానిక పుతుంబాక భవన్‌లో రాజారావు 61వ వర్ధంతి పి.సూర్యప్రకాశరావు అధ్యక్షతన నిర్వహించారు. రాజారావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం చేనేత కార్మిక సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి ఎ.వీరబ్రహ్మం మాట్లాడుతూ ప్రజానాట్యమండలి వ్యవస్థాపకులుగా రాజారావు చేసిన కృషి ఎనలేనిదన్నారు. ఎందరో మహానటి నటులను అందించిన ఘనత ప్రజానాట్య మండలికి ఉందన్నారు. జమున, అల్లు రామలింగయ్య, వందేమాతరం శ్రీనివాస్, సుద్దాల అశోక్ తేజ వంటి ఎంతోమంది కళాకారులు, రచయితలను తెలుగు ప్రజలకు ప్రజానాట్యమండలి అందించిందని చెప్పారు. ప్రజలను నిత్య చైతన్యవంతులుగా చేస్తూ ప్రజా కళలు ముందుకు సాగాలని చెప్పారు. ప్రజల అభివృద్ధిలో కళల పాత్ర చాలా ముఖ్యమైందని, వారి సమస్యల పరిష్కారానికి కళారూపాలు పరిష్కారం చూపాలని అన్నారు. కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు జె.రాజ్‌కుమార్, ఎ.ప్రసాదరావు, ఎం.హరిపోతురాజు, బి.కొండలు, ఎ.వెంకటనారాయణ పాల్గొన్నారు.

బుడమేరుపై ఆక్రమణలు తొలగించాలి

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి

బుడమేరు వాగును సహజ ప్రవాహ మార్గం ద్వారా కొల్లేరులోకి కలపాలని నీటిపారుదల రంగ నిపుణులు టి. లక్ష్మీ నారాయణ కోరారు. జన చైతన్య వేదిక రాష్ట కమిటీ ఆధ్వర్యంలో సోమవారం రామన్న పేటలో బుడమేరు గుణ పాఠాలు అనే అంశం పై జరిగిన చర్చా గోష్టికి జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి అధ్యక్షత వహించారు. లక్ష్మి నారాయణ ప్రసంగిస్తూ బుడమేరు వరదలు ప్రజలకు గతంలో ఎన్నడూ లేని విధంగా అపార నష్టం కలిగించిందని ఇలాంటి ఉపద్రవం భవిష్యత్తులో జరగకుండా బుడమేరు సహజ ప్రవాహ మార్గాన్ని కొల్లేరు సరస్సు వరకు సుగమం చెయ్యాలని, ఆక్రమణలను, కబ్జాలను తొలగించాలని, బుడమేరు డైవర్షన్ ఛానల్ ద్వారా కృష్ణానదికి 37500 క్యూసెక్ ల ప్రతిపాదిత సామర్ధ్యాన్ని యుద్ధ ప్రతిపాదికన అమలులోకి తీసుకుని రావాలని కోరారు. గత 8 రోజులుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అధికార యంత్రాంగం, స్వచ్ఛంద సంస్థలు, సినీ ,వ్యాపార రంగ ప్రముఖులు, ప్రదర్శిస్తున్న దాతృత్వాన్ని, మానవత్వాన్ని మరువలేమన్నారు. వెరగలేరు రెగ్యులేటర్ వద్ద 11 లాకులు ఉంటే నాలుగు పనిచేయడం లేదని సరైన సిబ్బంది లేరని తెలిపారు. పులిచింతల దిగువ భాగంలో వైకుంఠపురం వద్ద 20 టీఎంసీల నిల్వ సామర్థ్యంతో రిజర్వాయర్‌ను నిర్మిస్తే మున్నేరు వరద నీటిని నిల్వ చేసుకోగలమన్నారు. వైకుంఠపురం రిజర్వాయర్ నుండి నాగార్జునసాగర్ కుడి కాలువకు నీరు తరలిస్తే గోదావరి, కృష్ణా, పెన్నా నదుల అనుసంధానానికి తోడ్పడుతుందన్నారు. మాజీ మంత్రి డొక్కా మాణిక్య

మాట్లాడుతున్న నీటిపారుదల రంగ నిపుణులు టి. లక్ష్మీ నారాయణ

వరప్రసాద్ ప్రసంగిస్తూ సహజ సిద్ధమైన నీటి ప్రవాహానికి అడ్డుగా ఉన్న ఆక్రమణలను తొలగించాలన్నారు. లంక గ్రామాల్లో దాదాపు రెండు లక్షల హెక్టార్లలో పంటలు ధ్వంసం అయ్యాయని, ఆయా రైతులను వెంటనే ఆదుకోవాలని కోరారు. చిన్న తరహా, మధ్యతరహా నీటిపారుదల ప్రాజెక్టులకు, చెక్ డ్యామ్‌లకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. రాజకీయ విశ్లేషకులు వెలగపూడి గోపాలకృష్ణ ప్రసాద్ , టి. ధనుంజయ్ రెడ్డి, అవధానుల హరి, పీ .పోతురాజు, మానవత కోశాధికారి టి. వి. సాయిరాం, రైతు సంఘ నేత కొల్లి రంగారెడ్డి, ప్రోగ్రెసివ్ ఫోరం అధ్యక్షులు పి. మల్లికార్జునరావు, జన చైతన్య వేదిక రాష్ట్ర కార్యదర్శి పీ. శేషు బాబు ,ఆర్గాన్ డొనేషన్ చైర్మన్ సుందర రామయ్య విద్యావేత్త కన్నారెడ్డి తదితరులు ప్రసంగించారు.

దుగ్గిరాల ఇన్‌ఛార్జి ఎంపిపిగా జబీన్

ప్రజాశక్తి - దుగ్గిరాల

మండల ఇన్‌ఛార్జి ఎంపిపిగా చిలువూరు ఎంపిటిసి షేక్ జబీన్ ఎన్నికయ్యారు. ఈ మేరకు సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఆమెవెంట టిడిపి నాయకులు పి.శ్రీనివాసరావు, కె.శ్రీఅనిత తదితరులున్నారు. జబీన్‌కు మంత్రి నారా లోకేష్ శుభాకాంక్షలు తెలిపారు. గతంలో ఎంపిపిగా వ్యవహరించిన దానబోయిన సంతోష రూపవాణి గతనెల 23న మండల పరిషత్ సమావేశంలో తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించిన నేపథ్యంలో వైస్ ఎంపిపి జబీన్ ఇన్‌ఛార్జిగా ఎన్నికయ్యారు. మండలంలో మొత్తం 18 ఎంపిటిసి స్థానాలు ఉండగా 2022లో జరిగిన స్థానిక ఎన్నికల్లో టిడిపికి 9 జనసేనకు ఒకటి, వైసిపికి 8 స్థానాలు దక్కాయి. ఎంపిపి పదవిని బీసీ మహిళకు రిజర్వ్ చేయగా జనసేన మద్దతుతో జబీన్‌ను ఎంపిపిగా ఎన్నుకోవాలని టిడిపి ప్రయత్నించింది. అయితే ఆమెకు సామాజిక తరగతి ధ్రువపత్రాన్ని అధికారులు మంజూరు చేయలేదు. దీంతో వైసిపి తరుపున ఎన్నికైన సంతోష రూపవాణి ఎంపిపిగా ఎన్నికయ్యారు.



బెస్ట్ ఆగ్రోలైఫ్ రూ.5 లక్షలు విరాళం

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి

బెజవాడలో భారీ వరదలకు సర్వం కోల్పోయిన బాధితులను ఆదుకునేందుకు బెస్ట్ ఆగ్రో లైఫ్ సంస్థ రూ 5 లక్షల విరాళాన్ని ప్రకటించింది. ఈ మేరకు రూ. 5 లక్షల చెక్కును సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్.వి.బి.ఆర్. ప్రసాద్ సోమవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి విజయవాడలో అందజేశారు. సంస్థరీజినల్ మేనేజర్స్ వడ్లమూడి శ్రీని వాసరావు, సాంబిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాచి చల్లార్చిన నీటిని తాగాలి

ప్రజాశక్తి-గుంటూరు

వర్షాలు, వరద నేపథ్యంలో నగర ప్రజలు త్రాగునీటిని విధిగా కాచి చల్లార్చి త్రాగాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. వరదల వలన కష్ణా నది నుండి సరఫరా అవుతున్న నీటిలో టర్బిడిటి (బురద సాంద్రత) అధికంగా ఉన్నందున నగర పజలు కాచి చల్లార్చిన నీటినే త్రాగాలని సూచించారు. అలాగే విజయవాడలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో పునరావాస, సహాయ చర్యల కోసం జిఎంసి సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నందున గుంటూరు నగరంలో పారిశుధ్యం, త్రాగునీటి సరఫరాలో ఏ సమస్య తలెత్తినా జిఎంసి 24 గంటలు అందుబాటులో ఉండే కాల్ సెంటర్ ఏర్పాటు చేశామన్నారు. నగర ప్రజలు జిఎంసి ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కాల్ సెంటర్ 0863-2345103, 104 నంబర్లకు కాల్ చేయడం గానీ, 9849908391కు వాట్సాప్ సమస్యను తెలియజేయవచ్చన్నారు. జిఎంసి సరఫరా చేసే నీటిలో ఆలం, క్లోరిన్ తగు పాళ్ళల్లో ఉండేలా ప్రత్యేక చర్యలు తీసుకువాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించామని, నగర ప్రజలు కూడా జిఎంసి సరఫరా చేసే త్రాగునీటిని విధిగా కాచి చల్లార్చి వినియోగించాలని కోరారు. ప్రజారోగ్య విభాగ అధికారులు అంటు వ్యాధులు ప్రబలకుండా చెత్త నిల్వ ఉన్న ప్రాంతాలు, వల్నర్బుల్ పాయింట్స్‌లో బ్లీచింగ్ చల్లించడం, క్లోరినేషన్ చేపట్టాలని ఆదేశించారు.

250 మందికి నిత్యావసరాలు పంపిణీ

ప్రజాశక్తి - చేబ్రోలు

భారీ వర్షంతో అప్పాపురం కెనాల్ నీటిపారుదల ఉధృతి పెరగడంతో కట్ట పైనుండి పొర్లి ప్రక్క గ్రామమైన మండలంలోని పాత రెడ్డిపాలెంలో భారీ వర్షాలకు 250 మంది నివాసగృహాల్లోకి నీరు చేరాయి. వీరికి సోమవారం ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర నిత్యవసర సరుకులు బియ్యం 25కేజీలు, పంచదార 1కేజీ , కందిపప్పు 1కేజీ, పామాయిల్ 1లీటర్ , ఉల్లిపాయలు 2 కేజీ, బంగాళాదుంపలు 2 కేజీలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి బాబురావు , తహసిల్దారు కె శ్రీనివాస శర్మ , ఇన్చార్జి పంచాయతీ కార్యదర్శి జి శ్రీనివాసరావు టిడిపి, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రామయ్య కాలనీలో సిపిఎం ఆహారం పంపిణీ

ప్రజాశక్తి-తాడేపల్లి

మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ఇటీవల వచ్చిన అకాల వర్షాల వల్ల పనులు కోల్పోయి ఇబ్బంది పడుతున్న నులకపేటలోని రామయ్యకాలనీలో మూడో రోజు సోమవారం ఆహారం పంపిణీ చేశారు. సిపిఎం పట్టణ నాయకులు వంట వండి బాధితులకు అందించే దాంట్లో ప్రధాన భూమిక పోషించారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.సూర్యారావు మాట్లాడుతూ ఆపదలో ఉన్న పేదలకు ఎంబివికె ఆపన్నహస్తం అందించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ

కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వర్లు, కార్యదర్శి వర్గ సభ్యులు గాదె సుబ్బారెడ్డి, నాయకులు వేముల దుర్గారావు, రమణ, నాగమణి, వెంకటేశ్వరరావు, వి.శాస్త్రి, బి.చెన్నకేశవ, ప్రభు, లక్ష్మీ, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

రైతులు ఈ-క్రాప్ నమోదు చేసుకోవాలి

ప్రజాశక్తి-తెనాలి

వరదల కారణంగా పంట నష్టపోయిన రైతులు పెట్టుబడి రాయితీ కోసం 10వతేదీ లోగా రైతు సేవా కేంద్రాల్లో వివరాలు నమోదు చేసుకోవాలని ఎడిఎ ఎన్.ఉషారాణి చెప్పారు. రూరల్ గ్రామం నేలపాడు ప్రాంతంలో సోమవారం పర్యటించిన ఆమె గ్రామ సచివాలయం వద్ద నిర్వహించిన గ్రామసభలో రైతులతో మాట్లాడారు. గ్రామంలో దాదాపు 1100 ఎకరాల్లో వరి సాగులో ఉందన్నారు. నష్టపోయిన రైతాంగం పెట్టుబడి రాయితీ పొందాలంటే ఇ క్రాప్ నమోదు అనివార్యమన్నారు. పెట్టుబడి రాయితీ కోసం నమోదు చేసుకునే రైతాంగం పంట వివరాలతో పాటు ఆధార్, బ్యాంకు ఖాతా వివరాలను కూడా నమోదు చేయించుకోవాలని, ఆ వివరాలను సామాజిక తనిఖీ నిమిత్తం 11న గ్రామాల్లో ప్రదర్శనగా ఉంచుతామన్నారు.

వర్సిటీ ప్రొఫెసర్ జయశ్రీ వితరణ

ప్రజాశక్తి - ఎఎన్‌యు

భారీ వర్షాలకు బుడమేరు వాగు పొంగి వచ్చిన వరదల కారణంగా నిర్వాసితులైన ప్రజలని ఆదుకోవడంలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం న్యాయ విభాగపు అధిపతి ప్రొఫెసర్ ఎల్. జయ శ్రీ పెద్ద మొత్తంలో వితరణ అందజేశారు. ఆ మొత్తంతో న్యాయవిభాగపు విద్యార్థులు ఆహార పొట్లాలు, మంచినీరు, అల్పాహారాలను ప్యాకెట్ల రూపంలో విజయ వాడలోని సింగ్ నగర్ ప్రాంతంలో సోమవారం మధ్యా హ్నం అందజేశారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ ఎల్ .జయ శ్రీ తో పాటుగా ఇతర అధ్యాపక సిబ్బంది డాక్టర్ పి వెంకటరమణ, డాక్టర్ ఎన్ రాధిక, పరుచూరి కుమారి, డాక్టర్ వై ఎన్ వి కిషోర్ కుమార్, డాక్టర్ సురేష్ చెన్నం, డాక్టర్ కే శివరాం, రీసెర్చ్ విద్యార్థులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు చెక్కు అందచేస్తున్న ఎపిజిఇఎ నాయకులు

వరద బాధితులకు ఎపిజిఇఎ విరాళం

ప్రజాశక్తి-గుంటూరు :వరద బాధితుల సహాయార్థం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నాయకులు రూ.80వేలు విరాళం అందచేశారు. సోమవారం ఎపిజిఇఎ నాయకులు జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మిని కలిసి రూ.80వేల చెక్కును అందజేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా చాంద్‌బాషా, కార్యదర్శి కెవిఎస్ శివారెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శి కరీముల్లా షాఖాదరి, కోశాధికారి పోతురాజు, నగర శాఖ కార్యదర్శి సాంబశివరెడ్డి, మహిళా విభాగం నాయకులు పద్మజ, లీలాబాయి, రోజా, పెదరత్తయ్య, రహిమాన్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వరద ప్రాంతాల్లో ఎమ్మెల్యే గళ్లా మాధవి

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

విజయవాడ వరద చర్యల్లో భాగంగా మైలవరం నియోజకవర్గం గోళ్ళపూడి, జక్కంపూడి కాలనీలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి పర్యటించారు. మంత్రులు డోలాబాల వీరాంజనేయ స్వామి, గొట్టిపాటి రవి, ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్, ఇంటూరి నాగేశ్వరావు తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భముగా వరద బాధితులకు భరోసానిస్తూ, ప్రభుత్వం నుండి సహయ సహకారాలు లభిస్తు న్నాయి అని బాధితులను ప్రశ్నించగా వరద బాధితులు ప్రభుత్వం తీసుకున్న చర్యల పై సంతప్తి వ్యక్తం చేసారు.

విజయ హెల్త్‌కేర్ ట్రస్ట్ వితరణ

ప్రజాశక్తి-మంగళగిరి :మంగళగిరి జిఆర్ మున్సిపల్ ప్రైమరీ స్కూల్‌లో సోమవారం విజయ హెల్త్ కేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పాత మంగళగిరి చెనక్కాయలు మిల్లు బిట్రా శ్రీనివాస్ పిల్లలకు భోజనానికి ప్లేట్లు గ్లాసులు, చాక్లెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ కాగితాల స్వాతి గౌడ్ బిట్రా శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు.

మార్కెట్ యార్డు అరటి పండ్లు పంపిణీ

ప్రజాశక్తి - పొన్నూరు

విజయ వాడలోని వరద బాధితులకు పొన్నూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక వాహనంలో అరటి పండ్లు గెలలు పంపించినట్లు పొన్నూరు మార్కెట్ యార్డ్ డి డి ఎం, ఉన్నత శ్రేణి కార్యదర్శి పిల్లి రామారావు సోమవారం తెలిపారు. నిత్యవసర వస్తువులు ప్యాకింగ్ చేసేందుకు మార్కెట్ యార్డ్ సిబ్బందిని విజయవాడ పంపించామని, మార్కెటింగ్ శాఖ ఉద్యోగులు వరద బాధితుల సహాయార్థం ఒకరోజు వేతనంలో అందజేశామని రామారావు పేర్కొన్నారు.

శివాలయంలో అన్నదానం చేస్తున్న ట్రస్ట్ చైర్మన్ సాంబశివరావు

శివాలయంలో అన్నదానం

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి వారి దేవస్థానంలో శ్రీ కాశి అన్నపూర్ణేశ్వరి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం అన్నదాన కార్యక్రమం జరిగింది. ట్రస్ట్ చైర్మన్ పందేటి సాంబశివరావు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పుప్పాల కోటేశ్వరరావు, ట్రస్ట్ ప్రతినిధులు కర్నాటి శివ సత్యనారాయణ, కాగ్గా శ్రీనివాసరావు, అన్నపురెడ్డి రామకష్ణారెడ్డి, పాపిశెట్టి నాగరాజు, గండికోట అచ్చయ్య, పెరుమాళ్ళ సుబ్రహ్మణ్యం, గండికోట దుర్గారావు, రెడ్డి వీర రాఘవులు, దామర్ల వెంకటేశ్వరరావు, డోగిపర్తి శ్రీహరి రావు, గాయత్రి పరివార్ ప్రతినిధి పేర్ల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

గుంటూరుకు రేపు వైఎస్ జగన్ రాక

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ బుధవారం ఉదయం 10 గంటలకు గుంటూరు రానున్నారు. తెలుగుదేశం కార్యాలయం పై దాడి కేసులో అరెస్టయి గుంటూరు జైల్లో ఉన్న మాజీ ఎంపీ నందిగం సురేష్‌ను పరామర్శించేందుకు ఆయన గుంటూరు వస్తున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

నాగార్జున యూనివర్సిటీ ఇంజనీరింగ్ కోర్సుల

డీన్‌గా బాధ్యతలు స్వీకరించిన కొల్లా శ్రీనివాస్

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల నూతన డీఎన్ గా ఆర్‌విఆర్ అండ్ జెసి కళాశాల ప్రిన్సిపాల్‌గా విధులు నిర్వహిస్తున్న ప్రొఫెసర్ కొల్లా శ్రీనివాస్ నియమితులయ్యారు. ఈ మేరకు సోమవారం ఆయన డీన్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. అనంతరం యూనివర్సిటీ ఇన్చార్జి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె. గంగాధరరావు, రెక్టార్ ప్రొఫెసర్ కె. రత్నశీలామణి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి. సింహాచలం ను మర్యాదపూర్వకంగా కలిశారు. తనపై నమ్మకంతో డీన్‌గా బాధ్యతలు అప్పగించినందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. యునివర్సిటీ అభివృద్ధిలో భాగస్వాములుగా నిలుస్తానని ఈ సందర్భంగా కొల్లా శ్రీనివాస్ పేర్కొన్నారు. ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.సిద్దయ్య, అధ్యాపకులు డాక్టర్ బి. పూర్ణ చంద్రశేఖర్, పి. నరేంద్ర మోహన్, వర్సిటీ ఉద్యోగులు రాధాకృష్ణ తదితరులు కొల్లా శ్రీనివాస్‌ను అభినందించారు.

అక్షరాస్యతా ర్యాలీ నిర్వహించిన చలపతి విద్యార్థులు

ప్రజాశక్తి-గుంటూరు

ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

చలపతి ఫార్మసీ కాలేజిలో ఎన్ఎస్ఎస్ విభాగం-1 ఆధ్వర్య ంలో అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం లాం గ్రామంలో అక్షరా స్యత ప్రాముఖ్యతను తెలియజేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సంద ర్భంగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ నాదెండ్ల రామారావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అక్షరాస్యులు అయ్యి ఉండాలన్నారు. ప్రతి ఒక్కరికీ చదవటం, రాయటం, సమాచార నిర్ణయాలు తీసుకునే నైపుణ్యాలను అందించటం ద్వారా జీవన నాణ్యతను మెరుగుపరుస్తుందన్నారు. తద్వారా పేదరికం తగ్గింపు, ఆర్థిక వృద్ధిని ప్రోత్సహిస్తుందన్నారు. అక్షరాస్యతలో గణనీయమైన పురోగతి ఉన్నప్పటికీ ఇంకా మిలియన్ల మందికి ఇప్పటికీ ప్రాథమిక అక్షరాస్యత నైపుణ్యాలు లేవన్నారు. ర్యాలీలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ జి.నాగరాజు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు టిజెపిఎస్ విద్యార్థులు

ప్రజాశక్తి-గుంటూరు

విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల సెక్రెటరీ, ప్రిన్సిపాల్ తదితరులు

స్థానిక టిజెపియస్ కళాశాలలో డిగ్రీ చదువుతున్న జి.యేసమ్మ ఇటీవల జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో 200 మీటర్స్ విభాగంలో ప్రథమ స్థానం సాధించి, ఈనెల 14వ తేది జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ మేజర్ ఏ.బి.పి. మనోహర్ తెలియచేశారు. అదే విదంగా ఇంటర్మీడియట్ విద్యార్థిని యస్.కె. పర్వీన్ మార్తన్ 5 కిలోమీటర్ల రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైం దన్నారు. సోమవారం ఆయా విద్యార్థినులను కళాశాల సెక్రటరీ, కరెస్పాండెంట్ కె.వి.బ్రహ్మం అభినందించారు. విద్యార్థులు చదువుతోపాటు వారికి ఆసక్తి ఉన్న రంగాలలో ప్రోత్సాహిస్తే త్వరగా జీవితంలో స్థిరపడతారని పేర్కొన్నారు. ప్రతిభ కలిగిన విద్యార్థులను ప్రోత్స హించటానికి ఫీజులో రాయితి కలిగిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల వ్యాయామ అధ్యా పకులు ఆర్.శివాజి, జాతీయ సేవా పథకం కార్యక్రమ నిర్వహణ అధికారి జయశైలజ పాల్గొన్నారు.

జిఎంసి గ్రీవెన్స్‌కు 23 ఫిర్యాదులు

ప్రజాశక్తి-గుంటూరు

అర్జీలు స్వీకరిస్తున్న అడిషనల్ కమిషనర్

ప్రజల నుండి అందే ఫిర్యాదులు, అర్జీలు రీఓపెన్ అయితే విభాగాధిపతే నేరుగా పరిశీలించాలని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ కె.రాజ్య లక్ష్మీ తెలిపారు. సోమవారం నగరపాలక సంస్థ కౌన్సిల్ హాల్లో నగర కమిషనర్ ఆదేశాల మేరకు అదనపు కమిషనర్ గ్రీవెన్స్ నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ప్రజల నుండి 23 ఫిర్యాదులు అందాయని వాటిలో పట్టణ ప్రణాళిక విభాగం 5, ఇంజినీరింగ్ విభాగం 9, రెవెన్యూ విభాగం 2, ప్రజారోగ్య విభాగం4, అకౌంట్స్ విభాగంకి సంబందించి 3 ఫిర్యాదులు అందాయని, వాటిని నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో ఎస్.ఈ. శ్యాంసుందర్, సిటిప్లానర్ రాంబాబు, ఎంహెచ్ఓ మధుసూదన్, మేనేజర్ ప్రసాద్, ఉపాసెల్ సూపరిండెంట్ వెంకటేశ్వర్లు, డిసిపిలు, ఆర్ఓలు, యస్.యస్‌లు, సూపరిండెంట్లు పాల్గొన్నారు.

వరద నష్టం అంచనాలు రూపొందించాలి : కలెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు

వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ నాగలక్ష్మి

జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదలకు ముంపునకు గురై నష్టపోయిన ప్రాంతాలలో ఎన్యుమరేషన్ 24 గంటలలో పూర్తిచేసి రిపోర్టు అందించాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయం నుండి ఆర్డిఓ, సబ్ కలెక్టర్, మున్సిపల్ కమిషనర్లు , తహసీల్దారులు, ఎంపీడీవోలతో వరద నష్టం అంచనాలు ప్రభుత్వం పంపిన ఫార్మేట్‌లలో ఏ విధంగా రూపొందించాలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ వివరించారు. ప్రభుత్వం అందించిన పది ఫార్మాట్లలో సమాచారాన్ని పొందుపరచాలన్నారు. వ్యవసాయం, హార్టికల్చర్ , మత్స్యశాఖ అంచనాలు విడిగా అందజేయలన్నారు. పట్టణాల్లో, మండలాల్లో ఇళ్లు పూర్తిగా డ్యామేజ్ అయిన వాటిని, పాక్షికంగా దెబ్బతిన్న వాటిని వేరువేరుగా నమోదు చేయాలన్నారు. పక్కా ఇళ్లు, రేకుల ఇల్లు , గుడిసెలను, చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునే వారి టిఫిన్ బండ్లు, వీధి వ్యాపారస్తుల రిక్షాలు, ఆటో రిక్షాలు , వారి పనిముట్లు వారు తీసుకువచ్చిన రా మెటీరియల్, చేనేత మగ్గాలలో నీళ్లు పోయి నష్టం వాటిల్లినందున వాళ్ళ మగ్గాల బట్టల తయారీకి వాడే రా మెటీరియల్ నష్టం అంచనాను తయారు చేయాలన్నారు. అలాగే ఒక ఇంటిలో ఇద్దరు అన్నదమ్ములు కలిసి ఉంటే ఒక్కరికీ వ్రాయాలని, ఇరువురు వేర్వేరుగా వంట చేసుకుంటే ఇద్దరికీ రాయాలన్నారు. నష్టం అంచనా ప్రభుత్వం ఇచ్చిన ప్రతి ఫార్మేట్‌లలో విడివిడిగా సమాచారం ఇవ్వాల్సి ఉందన్నారు. వరదలలో పశువులు చాలా కొట్టుకుపోయినట్లు, కొన్ని మరణించాయని, కొన్ని ఆచూకీ లేదని, కొన్ని దూర ప్రాంతాల్లో ఉన్న వాటిని యజమానులు గుర్తించి వాటిని తీసుకొచ్చారన్నారు. చనిపోయిన వాటిని పశుసంవర్ధక శాఖ వారు పంచనామా చేసి నష్టం అంచనా వేయాలన్నారు. అలాగే పునరావాస కేంద్రాలు ఎన్ని ఏర్పాటు చేశారు, ఆ కేంద్రాలలో ఎంతమంది ఉన్నారు, అయిన ఖర్చుల వివరాలు కూడా నమోదు చేయాలన్నారు. కొంతమంది ఇళ్లల్లోనే ఉన్నారని వారికి ఎటువంటి సహాయం అందజేసినది తెలియజేయాలన్నారు. ఇళ్లలో ఉన్న వారిని బయటకు తీసుకు వచ్చేందుకు ట్రాక్టర్లు, జెసిబిలు, ప్రొక్లైనర్లు ట్రాన్స్పోర్ట్‌కు తెచ్చింది , అలాగే ప్రైవేట్ బోట్స్ ఎన్ని ఏర్పాటు చేసింది , వాటికి ఎంత ఖర్చు చేసినది ట్యాంకర్ల ద్వారా, బాటిల్స్ ద్వారా , ప్యాకెట్ ల ద్వారా ఎంత తాగునీరు సరఫరా చేసింది నమోదు చేయాలన్నారు. పూర్తి వివరాలు మంగళవారం మధ్యాహ్నం నాటికి అందించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. వరద బాధితులకు ప్రభుత్వం అందించే నష్టపరిహారం చెక్కు రూపంలోగానీ, బ్యాంక్ ఖాతాలకు జమ చేయడం జరుగుతుందని, దీనికి అనుగుణంగా బాధితుల ఆధార్, బ్యాంక్ ఖాతా వివరాలను సేకరించాలని కలెక్టర్ సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్‌లో డిఆర్ఓ పెద్దిరోజా, డిప్యూటీ కలెక్టర్ లక్ష్మీకుమారి పాల్గొన్నారు.

ఇసుక రవాణా వాహనదారులు

నిర్దేశించిన ధరలు తీసుకోవాలి

ప్రజాశక్తి-గుంటూరు

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఇసుకను సరఫరా చేస్తున్న రవాణా వాహనదారులు ప్రభుత్వం నిర్దేశించిన ధరలను మాత్రమే వినియోగదారుల నుంచి వసూలు చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ స్పష్టం చేశారు. సోమవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఇసుక రవాణా వాహనాలకు రాష్ట్ర మైనింగ్ శాఖ నిర్ణయించిన ధరలపై మైనింగ్, రవాణా శాఖ, జిల్లాలోని ఇసుక రవాణా చేసే వాహనదారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం వినియోగదారులకు ఉచితంగా అందించే ఇసుకను రవాణా చేసేందుకు రాష్ట్ర వ్యాప్తంగా వాహనదారులు కిలోమీటర్‌కు ఒకే ధరను వసూలు చేసేందుకు రాష్ట్ర మైనింగ్ శాఖ ధరలు నిర్ణయించదని, దీనిని అమలు చేసేందుకు జిల్లాలో ఇసుక రవాణా చేసే వాహనదారులతో సమావేశం ఏర్పాటు చేసి అభిప్రాయాలు తీసుకోవటం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ట్రాక్టరు, ఆరు, పది టైర్ల లారీకి కిలోమీటర్ల వారీగా టన్నుకు వసూలు చేసేందుకు నిర్ణయించిన ధరల వివరాలను కలెక్టర్ సమావేశంలో తెలిపారు. దీనిపై ఇసుక రవాణా చేసే వాహనదారులు అభిప్రాయాలు వ్యక్తం చేస్తూ అయిల్, నిర్వహణ చార్జీలు, డ్రైవర్, ఇతర ఖర్చులు దృష్టిలో ఉంచుకొని ఇసుక రవాణా చేసే వాహనాలకు ట్రాక్టరుకు (4.5 ఎం.టీ), ఆరు టైర్ల లారీ (10 ఎం.టీ), పది టైర్ల లారీ(18 ఎం.టీ) లకు కిలో మీటరుకు రూ.200 చొప్పున ఇస్తేనే గిట్టుబాటు అవుతుందని తెలిపారు. వాహనదారులు తెలిపిన అభిప్రాయాలను రాష్ట్ర మైనింగ్ శాఖ అధికారులకు తెలియచేస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. అదే విధంగా ఇసుక రవాణా చేసే వాహనదారులు తెలిపిన ఇతర అంశాలైన స్టాక్ యార్డుల వద్ద క్యూలైన్లు సక్రమంగా నిర్వహించటం, వాహనాలు మైనింగ్ శాఖ రిజిస్ట్రేషన్, నగరాల్లోని పగటి వేళ ఇసుక వాహనాల అనుమతి, వినియోగదారులతో ఇసుక అన్ లోడింగ్ సమయంలో పేమెంట్ కు ఇబ్బంది లేకుండా ఆన్ లైన్ లోనే నగదు చెల్లింపులు తదితర అంశాలను అధికారులతో చర్చించి చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చారు.సమావేశంలో జిల్లా మైనింగ్ శాఖ డీడీ చంద్రశేఖర్, ఆర్డీవో గోపాల్, జిల్లాలో ఇసుక రవాణా చేసే వాహనదారులు పాల్గొన్నారు.

జింబాబ్వే ప్రతినిధులతో లావు రత్తయ్య, శ్రీకృష్ణదేవరాయలు తదితరులు

విజ్ఞాన్ వర్సిటీని సందర్శించిన జింబాబ్వే ప్రతినిధులు

ప్రజాశక్తి-గుంటూరు

వడ్లమూడిలోని విజ్ఞాన్ యూనివర్సిటీని సోమవారం జింబాబ్వే నుంచి ప్రభుత్వ ప్రతినిధులు, న్యూఢిల్లీ నుంచి ఎంబసీ ప్రతినిధులు సందర్శించారు. ఇండియాలోని జింబాబ్వే ప్రతినిధి మాట్లాడుతూ గత సంవత్సరం 45 మంది విద్యార్థులను జింబాబ్వే ప్రభుత్వం విజ్ఞాన్ యూనివర్సిటీలో వేర్వేరు ఇంజినీరింగ్ కోర్సులలో చదవడానికి పంపించామన్నారు. ఈ సంవత్సరం కూడా 107 మంది విద్యార్థులను పంపించడం జరిగిందన్నారు. ముఖ్యంగా అగ్రికల్చర్ బీఎస్సీకి ప్రాముఖ్యత ఇస్తూ జింబాబ్వే ప్రభుత్వం ఎక్కువ మంది విద్యార్థులను ఈ కోర్సుకి ఎంపిక చేయడం జరిగిందన్నారు. విజ్ఞాన్ యూనివర్సిటీలో చదువుతోపాటు మంచి నైపుణ్యాలు, మానవతా విలువలు నేర్పడం జరుగుతుందని వివరించారు. విజ్ఞాన్ చైర్మన్ లావు రత్తయ్య మాట్లాడుతూ జింబాబ్వేలో ఎక్కువగా వరి పంట పండించడానికి కావలసిన నైపుణ్యాలను విజ్ఞాన్ యూనివర్సిటీలో చదువుతున్న జింబాబ్వే విద్యార్థులకు నేర్పించడం జరుగుతుందన్నారు. తద్వారా అక్కడ కమర్షియల్ క్రాప్‌గా వరి పంటను అభివద్ధి చేయడానికి కావలసిన మెలకువలను నేర్పించడం జరుగుతుందని వివరించారు.విజ్ఞాన్ విద్యాసంస్థల వైస్ చైర్మన్ లావు శ్రీకష్ణదేవరాయలు మాట్లాడుతూ రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు మెరుగుపరచడానికి విద్యార్థులు కీలకంగా వ్యవహరిస్తారన్నారు. కార్యక్రమంలో వీసీ ప్రొఫెసర్ పీ.నాగభూషణం, రిజిస్టర్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, సీఈవో నందిగామ శ్రీకాంత్, ఆయా విభాగాల డీన్లు తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్‌పై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలి

ప్రజాశక్తి - ఎఎన్‌యు

మారుతున్న కాలానికి అనుగుణంగా పోటీ ప్రపంచంలో వస్తున్న మార్పు లలో భాగంగా మేనేజ్మెంట్, ఎంబీఏ, కామర్స్ విద్యార్థులు స్టాక్ మార్కెట్, సెక్యూరిటీ మార్కెట్, కమోడిటీ మార్కెట్లపై అవగాహన పెంచుకోవాలని విశ్వవిద్యాలయ ఇన్చార్జి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె. గంగాధరరావు పేర్కొన్నారు. విశ్వవిద్యాల యంలోని అంతర్జాతీయ వ్యాపార అధ్యయన విభాగం ఆధ్వర్యంలో రెండు రోజులపాటు సెక్యూరిటీస్ మార్కెట్లు - ప్రత్యామ్నాయ పెట్టుబడులు అనే అంశంపై శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. ముఖ్య అతిథిగా వైస్ ఛాన్సలర్ గంగా ధర్ రావు మాట్లాడుతు విద్యార్థి దశ నుంచే చిన్న మొత్తాలలో సెక్యూరిటీ మార్కెట్లలో ఇతర ప్రత్యా మ్నాయ మార్గాలలో పెట్టుబడులు పెట్టే విధంగా ముందుకెళ్లాలన్నారు. విభాగాధిపతి ఆచార్య వి. చంద్రశేఖర రావు మాట్లాడుతు ఉచితంగా రోజుకు 5గంటల చొప్పున నిర్వహించే శిక్షణా తరగతు లను సెబి సర్టిఫైడ్ ఫైనాన్షియల్ ప్లానర్, ట్రైనర్ జి. రాజశేఖర్ రెడ్డి నిర్వహిస్తారని పేర్కొన్నారు.